గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 247, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, గురువారం - 17 - అక్టోబర్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

ట్రూడో ఆరోపణల్లో నిజం లేదు - భారత్

అస్పష్టమైన ఆరోపణలు చేయడం, తిరస్కరిస్తే నిందలు మోపడం వంటి విధానాన్ని కెనడా మొదటి నుంచీ అవలంబిస్తోంది

గతంలో చేసిన ఆరోపణల్లో భాగంగానే పాత విషయాలను ట్రూడో మళ్లీ తెరపైకి తెచ్చారని విదేశాంగశాఖ వర్గాలు

2

ఢిల్లీలో వాయుకాలుష్యం..

సీఎం ఉన్నత స్థాయి సమావేశం

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం పెరుగుతున్నది

గాలి వీచడం, వర్షం, ఉష్ణోగ్రతలు తగ్గిన సమయంలో గాలి నాణ్యత సూచీ పడిపోతుంది

ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 200 నుంచి 300 పెరగ్గా యాక్షన్ ప్లాన్‌ని అమలులోకి తీసుకువచ్చాం

2

ఉచితాలపై సుప్రీంకోర్టులో విచారణ...

కేంద్రం, ఎన్నికల కమిషన్‌లకు నోటీసులు

ఉచిత హామీలను లంచాలుగా పరిగణించాలంటూ బెంగళూరు న్యాయవాది సుప్రీంకోర్టులో పిటిషన్

ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ

ఇదే అంశంపై పెండింగ్‌లో ఉన్న పలు కేసులను కూడా విచారించాలని న్యాయస్థానం నిర్ణయం

ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారు

కేంద్రం వెంటే ఉంటాం

వికారాబాద్ జిల్లాలో రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

కొంతమంది లేనిపోని ఆ విషయంలో రాజకీయాలు చేయం... చేయనివ్వం..

దేశభద్రత విషయంలో రాజకీయాలు సరికాదు

పార్టీలు, సిద్ధాంతాలు వేరైనా భద్రత, రక్షణ విషయంలో కేంద్రంతో కలిసే ఉంటాం

వివరాలు 2లో..

హైదరాబాద్: దేశ రక్షణ విషయంలో మేం రాజకీయాలు చేయం... చేయనివ్వమని... తమ ప్రభుత్వం కేంద్రం వెంటే ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ...

కృష్ణానదికి మళ్లీ వరద

కృష్ణాకు మళ్లీ వరద ..

45 వేల క్యూసెక్కులు సముద్రం పాలు

- మహారాష్ట్ర, తెలంగాణలో కురుస్తున్న వర్షాలతో కృష్ణానదికి మళ్లీ వరద
- శ్రీశైలం ప్రాజెక్టుకు 1,27,548 క్యూసెక్కుల వరద, ఔట్ ఫ్లో 77,821 క్యూసెక్కులు
- మత్స్యకారులు నదిలోకి చేపల వేటకు వెళ్లవద్దని అధికారుల హెచ్చరికలు

ఏపీలో జిల్లాలకు ఇన్చార్జి మంత్రులను నియమించిన చంద్రబాబు...

ఏ జిల్లాకు ఎవరంటే...!

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో దూకుడు పెంచుతున్నారు. ఇందులో భాగంగా ఈరోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఇన్చార్జి మంత్రులను నియమించారు.

జిల్లాల వారీగా ఇన్చార్జి మంత్రులు వీరే:

శ్రీకాకుళం - కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం - వంగలపూడి అనిత

పార్వతీపురం మన్యం, కోనసీమ జిల్లాలు - అచ్చెన్నాయుడు

విశాఖపట్నం - డోలా బాలవీరాంజనేయ స్వామి

అల్లూరి - గుమ్మడి సంధ్యారాణి

అనకాపల్లి - కొల్లు రవీంద్ర

కాకినాడ - పి నారాయణ

తూర్పుగోదావరి - నిమ్మల రామానాయుడు



పశ్చిమగోదావరి, పల్నాడు జిల్లాలు - గొట్టిపాటి రవికుమార్

ఏలూరు - నాదెండ్ల మనోహర్

కృష్ణా - వాసంశెట్టి సుభాష్

ఎన్టీఆర్ - సత్యకుమార్ యాదవ్

గుంటూరు - కందుల దుర్గేశ్

బాపట్ల - కొలుసు పార్థసారథి

ప్రకాశం - ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు - మహ్మద్ ఫరూఖ్

కర్నూలు - నిమ్మల రామా నాయుడు

నంద్యాల - పయ్యావుల కేశవ్

అనంతపురం - టీజీ భరత్

తిరుపతి, శ్రీ సత్యసాయి జిల్లాలు - అనగాని సత్యప్రసాద్

కడప - ఎస్ సవిత

అన్నమయ్య - బి.సి. జనార్దన్ రెడ్డి

చిత్తూరు - రాంప్రసాద్ రెడ్డి

2లో

కేబినెట్ విస్తరణపై జోరుగా చర్చ!

- మరోసారి ఢిల్లీ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి..
- కొత్తగా పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి హస్తిన వెళ్లనున్నారు
- ఈ సారి పర్యటనతో కేబినెట్ విస్తరణపై క్లారిటీ రాబోతోంది
- హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలు పూర్తవడంతో తెలంగాణ కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ అధిష్ఠానం ఫోకస్

రాడార్ కేంద్రానికి రేవంత్ రెడ్డి సహకరించారు

పావురాలు, గుర్రాల దశ నుంచి ఈ స్థాయికి వచ్చాం

- రాడార్ స్టేషన్ కోసం 2,900 ఎకరాల భూమి అప్పగింత
- సీఎంతో కలిసి వికారాబాద్ జిల్లాలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్‌కు శంకుస్థాపన
- పార్టీలు వేరైనప్పటికీ దేశ అభివృద్ధిలో అందరూ కలిసి ముందుకు సాగాలి
- కమ్యూనికేషన్‌లో పావురాలు, గుర్రాల దశ నుంచి ఈ స్థాయికి వచ్చాం

వివరాలు 2లో..

హైదరాబాద్: వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా సహకరించారని, అందుకు ఆయనకు అభినందనలు తెలుపుతున్నానని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లాలో వీఎల్ఎఫ్ కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ రాడార్ స్టేషన్‌కు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీలు వేరైనప్పటికీ దేశ అభివృద్ధిలో అందరూ కలిసి ముందుకు సాగాలని సూచించారు. రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరు ఉందని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. అబ్దుల్ కలాం జయంతి రోజున ఇలాంటి కార్యక్రమం చేపట్టినందుకు ఆనందంగా ఉందన్నారు. దేశ భద్రతకు వీఎల్ఎఫ్ స్టేషన్ కీలకమని, కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. దేశ రక్షణకు ఇది అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

బడా భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తు

2లో

- గుజరాత్ లో మద్దతు ధరకు మించి రూ.8,257 రేటు
- తెలంగాణలో పత్తి రైతుకు కేవలం రూ.5 వేలేనా ?
- మార్కెట్ కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలెక్కడ ? ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెస్తారా ?

బంగాళాఖాతంలో మరో 24 గంటల్లో వాయుగుండం

- దక్షిణ మధ్య బంగాళాఖాతంలో మరింత బలపడిన అల్పపీడనం
- పశ్చిమ వాయవ్య దిశగా పయనం
- ఏపీలో మూడ్రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు

అమరావతి: దక్షిణ మధ్య బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన అల్పపీడనం నేడు మరింత బలపడిందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది రాగల 24 గంటల్లో ఇంకా బలపడి వాయుగుండంగా మారుతుందని పేర్కొంది. పశ్చిమ వాయవ్య దిశగా పయనించి నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని ఐఎండీ అమరావతి విభాగం వివరించింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు ఈ వాయుగుండం పయనిస్తుందని, అదే సమయంలో ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని వెల్లడించింది. ఏపీలో నేటి నుంచి మూడ్రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇక, నైరుతి రుతుపవనాలు నేటితో దేశం నుంచి పూర్తిగా ఉపసంహరించుకున్నాయని, నేటి నుంచి ఈశాన్య రుతుపవనాల వర్షపాతం ప్రారంభమైనట్టు ఐఎండీ అమరావతి తెలిపింది.

లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిపోయింది

వివరాలు 2లో..

అమరావతి: లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిపోయిందని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ విమర్శించారు. ఈ మాఫియాకు సూత్రధారి, పాత్రధారి చంద్రబాబు అని ఆరోపించారు. అత్యంత పారదర్శకంగా నడుస్తున్న ప్రభుత్వ మద్యం దుకాణాలను మూసివేసి, వాటిని ప్రైవేటుకు, తమ వారికి అప్పగించాలన్న నిర్ణయం అవినీతి కోసం వేసిన స్కెచ్ కాదా అని ప్రశ్నించారు. మీ మనుషులతో సిండికేట్ ఏర్పాటు చేసి షాపులను కొట్టేయడం నిజం కాదా అని నిలదీశారు. రానున్న ఐదేళ్లలో పెద్దమొత్తంలో ఎమ్మార్పీ కంటే అధిక రేట్లతో అమ్మి, మీరు అనుమతిచ్చిన డిస్టలరీల ద్వారా అమ్మకాలు భారీ స్థాయిలో పెంచేసి వేలకోట్ల రూపాయల అక్రమ రాబడికి ద్వారాలు తెరిచిన మాట వాస్తవమే కదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కొత్త మద్యం పాలసీపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా జగన్ పలు ప్రశ్నలను సంధించారు. మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పదే అయితే రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు మీ కనుసన్నుల్లోనే ఎందుకు బెదిరింపులకు దిగారని చంద్రబాబును వైఎస్ జగన్ ప్రశ్నించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించి ఉంటే అరాచకాలకు పాల్పడాల్సిన అవసరం ఏమొచ్చిందని అడిగారు. "నీకింత.. నాకింత" అని కమీషన్ల వాటాలు వేసుకున్న మాట వాస్తవం కాదా? మీరు ఇవన్నీ చేసిన తర్వాత

- మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పదే అయితే రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు మీ కనుసన్నుల్లోనే ఎందుకు బెదిరింపులకు దిగారు
- నిష్పక్షపాతంగా వ్యవహరించి ఉంటే అరాచకాలకు పాల్పడాల్సిన అవసరం ఏమొచ్చింది
- "నీకింత.. నాకింత" అని కమీషన్ల వాటాలు వేసుకున్న మాట వాస్తవం కాదా?
- చంద్రబాబును నిలదీసిన వైఎస్ జగన్

యథావిధిగా గ్రూప్-1 మెయిన్స్..

పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు

హైదరాబాద్: గ్రూప్-1 మెయిన్స్‌కు అడ్డంకి తొలగిపోయింది. ఈ నోటిఫికేషన్లను సవాల్ చేస్తూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ నెల 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి. ప్రిలిమ్స్‌లోని 7 ప్రశ్నలకు తుది కీలో సరైన జవాబులు ఇవ్వలేదని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. వాటికి మార్కులు కలిపి మళ్లీ జాబితా ఇవ్వాలని కోరారు. వీటిపై విచారణ చేపట్టిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. ఆయా కేసుల్లో ఇప్పటికే విచారణను పూర్తిచేసిన హైకోర్టు తీర్పును సోమవారానికి రిజర్వు చేసింది. అయితే తీర్పును మంగళవారం వెలువరిస్తామని ప్రకటించింది.

గ్రూప్-1పై హైకోర్టులో 15కుపైగా కేసులు ఉన్నాయి. వీటిలో ఫైనల్ 'కీ'పై వేసిన కేసు అత్యంత కీలకమైనది. వీటితోపాటు ఎస్టీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో-33పై దాఖలైన కేసు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి 503 పోస్టులు, కొత్త నోటిఫికేషన్‌లో అదనంగా చేర్చిన 60 పోస్టులకు కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారికి అవకాశం ఇవ్వాలన్న అంశంపై వేసిన కేసు, హైకోర్టు మళ్లీ రీ ఎగ్జామ్ నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో, పాత నోటిఫికేషన్‌ను రద్దుచేసి కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంపై పలువురు కేసులు వేశారు.

21 నుంచి మెయిన్స్ పరీక్షలు

ఈ నెల 21 నుంచి 27 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగనున్నాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. అభ్యర్థులను మధ్యాహ్నం 12:30 గంటల నుంచి పరీక్షాకేంద్రాల్లోకి అనుమతిస్తారు. వీటికి సంబంధించిన ఏర్పాట్లను టీజీపీఎస్సీ ఇప్పటికే పూర్తిచేసింది. సోమవారం హాల్‌టికెట్లను సైతం విడుదల చేసింది. పరీక్షకు ఒకరోజు ముందు అంటే ఈ నెల 21 వరకు హాల్‌టికెట్లు అందుబాటులో ఉంటాయి. ఈ పరీక్షలకు 31,382 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు.

శ్రీవారి భక్తులకు అలెర్ట్.. వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు..

తిరుపతి: వర్షాలు వరదలతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఆంధ్రప్రదేశ్ కు మళ్ళీ తుఫాన్ గండం పొంచి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం వలన రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఏపీకి భారీ వర్ష సూచన తో టీటీడీ అప్రమత్తం అయ్యింది. దక్షిణ కోస్తాలో అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్న వార్నింగ్ ఇచ్చింది. కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. గంటకు 35-45 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉండగా రాయలసీమలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి పేర్కొంది. సముద్ర తీర ప్రాంతాల్లోని మండలాల్లో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండగా తుఫాన్ ఎఫెక్ట్ తిరుమల శ్రీవారి విఐపి బ్రేక్ దర్శనాలపై పడింది. తిరుమలకు భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో టీటీడీ అలెర్ట్ అయ్యింది. అధికారులతో వర్చువల్ గా సమావేశమైన ఈవో శ్యామలరావు 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో టీటీడీ అధికారులు విపత్తును ఎదుర్కోనేందుకు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. తిరుమల ఘాట్ రోడ్డులో కొండ చరియలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఈఓ ఆదేశాలు జారీ చేశారు. తిరుమల కొండపై విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాలకు ఇబ్బంది ఆటంకం లేకుండా ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయాలన్నారు. ఘాట్ రోడ్డులో అంబులెన్స్, ట్రక్కులు, ట్రాక్టర్, జేసిబిలతో పాటు సిబ్బందిని సంసిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు ఈవో శ్యామలరావు. మరోవైపు భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని అక్టోబర్ 16న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది టీటీడీ. వాతావరణ శాఖ హెచ్చరికలు దృష్ట్యా 16న తిరుమల, తిరుపతిలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వీఐపీ బ్రేక్ దర్శనాన్ని రద్దు చేసినట్లు ప్రకటించింది. కనుక నేడు అంటే అక్టోబరు 15న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరింమని ఓ ప్రకటన జారీ చేసింది. ఈ విషయాన్నీ భక్తులు గమనించి తిరుమల సిబ్బందికి సహకరించాలని టీటీడీ యంత్రాంగం విజ్ఞప్తి చేసింది.

కేబినెట్ విస్తరణపై జోరుగా చర్చ!

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు సిద్ధమయ్యారు. అక్టోబర్ 17న ఢిల్లీకి వెళ్లనున్నారు సీఎం రేవంత్. ఇటీవలే కొత్తగా పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి హస్తిన వెళ్లనున్నారు సీఎం రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగే పార్టీ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పాల్గొంటారు. సీఎం ఢిల్లీ వెళ్లినప్పుడల్లా కేబినెట్ విస్తరణతో పాటు నామినేటెడ్ పదవులపై రాష్ట్ర నేతల్లో ఆశలు రేగుతూనే ఉన్నాయి. ఇప్పుడు మరోసారి రేవంత్ ఢిల్లీ బాట పట్టడంతో మళ్లీ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ సారి పర్యటనతో కేబినెట్ విస్తరణపై క్లారిటీ రాబోతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, దసరా కల్లా తెలంగాణ మంత్రివర్గ విస్తరణ జరగవచ్చనే ప్రచారం జోరుగా సాగింది. కానీ అనూహ్యంగా వాయిదా పడింది. ఇప్పటికే హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలు పూర్తవడంతో తెలంగాణ కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ అధిష్ఠానం ఫోకస్ పెట్టినట్టు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇదే అంశంపై మాట్లాడేందుకు పార్టీ పెద్దలు రేవంత్‌ను ఢిల్లీ పిలిపించుకున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటనతో విస్తరణపై క్లారిటీ వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. బుధవారం సాయంత్రమే సీఎం రేవంత్ ఢిల్లీకి ప్రయాణం కానున్నట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన సీడబ్ల్యూసీ సమావేశం జరగనుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు జరిగిన జమ్మూ కాశ్మీర్, హర్యానాలతోపాటు త్వరలో జరగనున్న మహారాష్ట్ర ఎన్నికలపై చర్చించనున్నారు. హర్యానా ఓటమితోపాటు, కాశ్మీర్ ఎన్నికల ఫలితాలపై ప్రధాన చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది.

బడా భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం

ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తు

హైదరాబాద్: పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం ఆడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న పెట్టుబడి సాయం అందించేలేదు, నేడు కష్టపడి పండించిన పంటను పంటను కొనుగోళ్లు చేయరా అని ప్రశ్నించారు. మార్కెట్‌కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలు ఎక్కడన్నారు. ఇందిరమ్మ రాజ్యమని చెప్పి దళారుల రాజ్యం తెస్తారా అని నిలదీశారు. బడే భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం చేస్తుండగా, ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్‌లో పత్తికి మద్దతు ధరకు మించి రూ.8,257 ఇస్తున్నారని, మరి తెలంగాణలో రేతుకు చెల్లిస్తున్నది కేవలం రూ.5 వేలేనా అని ప్రశ్నించారు. రెండేండ్ల క్రితం పత్తి ధర రూ.10 నుంచి రూ.15 వేలు పలికిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ అనర్థం ఏమిటని ఎక్స్ వేదిగా ఫైర్ అయ్యారు. 'బడా భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం. ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తు. గుజరాత్ లో మద్దతు ధరకు మించి రూ.8,257 రేటు. మరి తెలంగాణలో పత్తి రైతుకు కేవలం రూ.5 వేలేనా?. మార్కెట్ కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలెక్కడ?. ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెస్తారా?. రెండేళ్ల క్రితం పత్తికి 10 నుంచి 15 వేల ధర. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏమిటీ అనర్థం?. నిన్న పెట్టుబడి సాయం అందించలేదు.. నేడు కష్టించి పండించినా కొనుగోళ్లు చేయరా..? పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం. ముందుచూపు లేని ముఖ్యమంత్రి వల్లే ఈ అన్యాయం.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

కృష్ణానదికి మళ్లీ వరద

శ్రీశైలం: ఎగువన మహారాష్ట్ర, తెలంగాణలో కురుస్తున్న వర్షాలతో కృష్ణానదికి మళ్లీ వరద వస్తోంది. నిన్నటి నుంచే వరద నీరు పెరుగుతుందని జల వనరుల శాఖ అధికారులు తెలిపారు. ప్రకాశం బ్యారేజికి సోమవారం 45వేల క్యూసెక్కుల వరద నీరు రావడంతో అంతే మొత్తంలో నీటిని సముద్రంలోకి విడుదల చేసినట్లు ఏఈ దినేశ్ తెలిపారు. వరద వస్తున్న నేపథ్యంలో కృష్ణానది పరీవాహక ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే అధికారులు హెచ్చరించారు. మత్స్య కారులు ఎవరూ నదిలో చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ఇటీవల వరదలకు విజయవాడ పట్టణం అతలాకుతలం అవ్వడంతో మళ్లీ వరద, భారీ వర్షాల హెచ్చరికలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. శ్రీశైలం బ్యారేజికి మంగళవారం ఉదయం 1,27,548 క్యూసెక్కులు ఇన్ ఫ్లో వస్తుండగా, 77,821 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.

ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారు

మొదటి పేజి తరువాయి

ఈ రాడార్ కేంద్రం ద్వారా దేశ రక్షణ రంగం విషయంలో కేంద్రం మరో అడుగు ముందుకు వేసిందన్నారు. దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరు ఉందని వెల్లడించారు. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు వికారాబాద్ జిల్లా అత్యంత వ్యూహాత్మక ప్రాంతమన్నారు. కానీ కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. దేశ భద్రత, రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. అలాగే దేశ భద్రత విషయంలో రాజకీయాలు ఏమాత్రం సరికాదన్నారు. ఈ ప్రాజెక్టుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదనే ఈ ప్రాజెక్టును కొనసాగించేందుకు తామూ ముందుకు వచ్చామన్నారు. దేశ భద్రతకు హైదరాబాద్ చాలా కీలకమైన ప్రాంతమన్నారు. ఈ విషయంలో తాము ఎప్పుడూ కేంద్రం వెంటే ఉంటామని స్పష్టం చేశారు. మన పార్టీలు వేరు... సిద్ధాంతాలు వేరు కావొచ్చు... కానీ దేశ భద్రత, రక్షణ విషయంలో మాత్రం ఎప్పుడూ మీతో కలిసే ఉంటామని రాజ్‌నాథ్ సింగ్‌ను ఉద్దేశించి చెప్పారు. దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్టుల్లో తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నేవీ కాలేజీలో 25 శాతం సీట్లు స్థానికులకు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్‌పై కిషన్ రెడ్డి ఆగ్రహం

రాడార్ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ నేతలు, కేసీఆర్ కుటుంబం బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టుకు సంబంధించి జీవోలు ఇచ్చారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకమాట... ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో మాట మాట్లాడటం సరికాదన్నారు. నేవీ రాడర్ కేంద్రానికి సహకరించాల్సింది పోయి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంటే బీఆర్ఎస్ దేశ సమగ్రత, భద్రతకు వ్యతిరేకంగా పోరాటం చేయాలనుకుంటుందా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ రాడార్ కేంద్రంతో తెలంగాణకు మరింత పేరు వస్తుందన్నారు. కాగా, రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్రమంత్రులు రాజ్ నాథ్ సింగ్, కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిపోయింది

మొదటి పేజి తరువాయి



మీరు ఇవన్నీ చేసిన తర్వాత నిర్ణయించిన ధరకే మద్యాన్ని అమ్ముతారా? ఇది ఓ ఫార్స్ కాదా? లైసెన్స్ ఫీజులతోపాటు కిందనుంచి మీ దాకా కమీషన్లు కోసం, మీవారికి షాపులు ఇవ్వని పక్షంలో బదులుగా వాటాలు సమర్పించడంకోసం లిక్కర్ కొనుక్కున్నవారి జేబులు గుల్లచేయడానికి మీరంతా సిద్ధం అయినట్టేకదా? మీకింత వారికింత చొప్పున నచ్చిన రేట్లకు అమ్ముకోవడానికి సిండికేట్లకు ఓకే చెప్పినట్టే కదా? దీనివల్ల తమ కుటుంబాల్లో చదువులకోసం, ఇతర బాగోగులకోసం ఖర్చుకావాల్సిన ప్రజల ఆదాయాలను మీ జేబుల్లోకి వేసుకోవడానికి పన్నిన అవినీతి పథకం కాదంటారా చంద్రబాబు? అని నిలదీశారు. కొత్తపాలసీ వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రానీయకుండా గండికొట్టారు. ప్రజలను మభ్యపెట్టడానికి చీప్ లిక్కర్ రేట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించి, దీనికోసం క్వాలిటీని తగ్గిస్తూ, ఇంకోవైపు అమ్మకాలు విపరీతంగా పెంచేసి, తద్వారా డిస్టలరీల నుంచి లంచాల ఆదాయం పెంచుకునే కార్యక్రమం చేస్తున్నారు. ఎందుకంటే రాష్ట్రంలో ఉన్న 20 డిస్టలరీల్లో 14 మీ హయాంలో వచ్చినవే. వైసీపీ హయాంలో ఒక్క డిస్టరీలకి కూడా అనుమతి ఇవ్వలేదు. ఇంకోవైపు ఎమ్మార్పీ మీద నియంత్రణ తీసివేసి, మీ వారికి, మీ మాఫియాకు షాపులు అప్పగించి, అక్కడ కూడా మీకు ఇంత.. నాకు ఇంత అని ఎమ్మార్పీపైన రేట్లు పెంచి వసూలు చేయడం ప్రజల నడ్డి విరగొట్టడం కాదా చంద్రబాబు అని జగన్ ప్రశ్నించారు.

ప్రభుత్వ దుకాణాల ద్వారా మద్యం అమ్మితే అమ్మకాలపై నియంత్రణ ఉంటుంది. అమ్మకం వేళలు కూడా నియంత్రణలో ఉంటాయి. దీనివల్ల మద్యపాన నియంత్రణ అనే ప్రాథమిక బాధ్యత దిశగా ప్రభుత్వాలు కాస్తైనా పనిచేసినట్టు అవుతుంది. ఇప్పుడు మీ విధానం ద్వారా మీ సొంత ఆదాయం కోసం ఆ లక్ష్యానికి తూట్లుపొడిచినట్టే కదా? ఒక ఫక్తు లిక్కర్ వ్యాపారిలా ఆలోచిస్తున్నారు కాని, రాష్ట్రానికి తండ్రి స్థానంలో ఉన్న ముఖ్యమంత్రిలా ఎందుకు ఆలోచన చేయడంలేదు? కారణం ఈ కొత్త పాలసీలో మీ సొంతలాభం ఉండబట్టే కదా? అని చంద్రబాబును జగన్ నిలదీశారు. 2014-19 మధ్య ఇదే మాదిరిగా రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చారు. ప్రజల ఆరోగ్యాలను, కుటుంబాల పరిస్థితులను పణంగా పెట్టేలా లిక్కర్ పాలసీని తెచ్చి దాని మీద కాసులు ఏరుకున్నారు. అప్పట్లో మీ సిండికేట్లు బడిపక్కన, గుడిపక్కన బెల్టుషాపులు పెట్టిమరీ ప్రతి ఇంటికీ డోర్ డెలివరీ స్థాయికి పరిస్థితులను తీసుకెళ్లాయి. కాగితాల మీద కనిపించే దుకాణాలే కాకుండా, వాటికి అదనంగా పర్మిట్ రూమ్స్, దీనికి తోడుగా 43 వేల బెల్టుషాపులతో లిక్కర్ ఏరులై పారింది. వైసీపీ అధికారంలోకి రాగానే అలాంటి దారుణ పరిస్థితులను కూకటి వేళ్లతో పెకలించింది. మద్యం దళారులకు, అబద్ధాలు చెప్పి రోజూ మీ మీడియాలో ఊదరగొట్టే మీరు, మీ స్వార్థం కారణంగా ప్రభుత్వ లిక్కర్ షాపుల్లో పనిచేస్తున్న 15 వేల మంది ఒక్కసారిగా నిరుద్యోగులై రోడ్డునపడ్డారు. మరి, వీరి బాగోగుల సంగతేంటి చంద్రబాబు అని ప్రశ్నించారు. మీ అక్రమార్జనకోసం, మీకు, మీ వాళ్లకు అవినీతి డబ్బు సంపాదించడం కోసం మీరు అమలు చేస్తున్న లిక్కర్ పాలసీ రాష్ట్రానికి, ప్రజల భవిష్యత్తుకు ప్రమాదకరం. అక్కచెల్లెమ్మల ఉసురు, యువత ఉసురు, ఆరోగ్యం రూపేణా ప్రజల ఉసురు మీరు పోసుకున్నట్టే. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను ఇప్పటికే తిరోగమనం పట్టించారు. అవినీతి ధ్యేయంగా తెచ్చిన లిక్కర్ పాలసీతో రాష్ట్రాన్ని మరింత వెనక్కి లాగుతున్నారు. మీ చర్యలను వెంటనే సరిదిద్దుకోండి. లేకుంటే ప్రజల తరపున ఉద్యమిస్తామని చంద్రబాబును వైఎస్ జగన్ హెచ్చరించారు.

మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

ఢిల్లీ: దేశంలోని మరో రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను మీడియాకు వెల్లడించారు. మహారాష్ట్రలో ఒకే దశలో, ఝార్ఖండ్‌లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో నవంబర్ 20 (బుధవారం)న పోలింగ్ జరగనుండగా.. ఝార్ఖండ్ లో నవంబర్ 13, 20 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న చేపట్టనున్నట్లు వెల్లడించారు.

రెండు లోక్‌సభ, 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు

అలాగే, దేశ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న రెండు లోక్‌సభ, 48 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. కేరళలోని వయనాడ్, మహారాష్ట్రలోని నాందేడ్ లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు వేర్వేరు రాష్ట్రాల్లో 48 అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గంతో పాటు 47 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 13న, నాందేడ్ లోక్‌సభ సీటుతో పాటు ఉత్తరాఖండ్‌లోని ఒక అసెంబ్లీ స్థానానికి నవంబర్ 20న పోలింగ్ నిర్వహించి నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్

గెజిట్ నోటిఫికేషన్ జారీ: అక్టోబర్ 22
నామినేషన్ల స్వీకరణకు తుది గడువు : అక్టోబర్ 29
నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 30
నామినేషన్ల ఉపసంహరణ గడువు: నవంబర్ 4
పోలింగ్ తేదీ : నవంబర్ 20
ఓట్ల లెక్కింపు: నవంబర్ 23

"మహారాష్ట్రలో 36 జిల్లాల్లో మొత్తం 288 నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో 234 జనరల్ సీట్లు కాగా.. 25 ఎస్టీ, 29 ఎస్సీ స్థానాలు ఉన్నాయి. 2024 అక్టోబర్ 15 నాటికి మొత్తంగా 9.63 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. వీరిలో 4.97 కోట్ల మంది పురుషులు, 4.66 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే, 1.85 కోట్ల మంది 20-29 ఏళ్ల లోపు వారు కాగా.. 20.93లక్షల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎన్నికల కోసం 1,00,186 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి " అని కమిషనర్ తెలిపారు.

ఝార్ఖండ్ ఎన్నికల షెడ్యూల్..

ఝార్ఖండ్‌లో 24 జిల్లాల్లో 81 నియోజకవర్గాలు ఉండగా.. వీటిలో జనరల్ 44 సీట్లు కాగా, ఎస్టీ 28, ఎస్సీ 9 చొప్పున ఉన్నాయి. మొత్తంగా 2.6 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1.29 కోట్ల మంది మహిళా ఓటర్లు.. 1.31 కోట్ల మంది పురుషులు, 66.84లక్షల మంది యువ ఓటర్లు కాగా.. 11.84 లక్షల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. మొత్తం 288 మంది శాసన సభ్యులు ఉన్న మహారాష్ట్ర ప్రస్తుత అసెంబ్లీకి ఈ ఏడాది నవంబరు 26తో గడువు ముగియనుంది. అలాగే, 81 స్థానాలున్న ఝార్ఖండ్ శాసనసభ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగియనుంది. ప్రస్తుతం మహారాష్ట్రలో భాజపా, శివసేన, ఎన్సీపీ పార్టీలతో ఏర్పాటైన 'మహాయుతి' సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉండగా.. ఝార్ఖండ్‌లో జేఎంఎం-కాంగ్రెస్ పక్షాలతో కూడిన ప్రభుత్వం కొనసాగుతోంది.

రాడార్ కేంద్రానికి రేవంత్ రెడ్డి సహకరించారు

పావురాలు, గుర్రాల దశ నుంచి ఈ స్థాయికి వచ్చాం

కమ్యూనికేషన్ రంగంలో మనం పావురాలు, గుర్రాల దశ నుంచి ఇక్కడి వరకు వచ్చామన్నారు. తపాలా వ్యవస్థను అనేక ఏళ్ళు వినియోగించుకున్నామని కేంద్రమంత్రి అన్నారు. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగమని, క్షణాల్లో సమాచారం ప్రపంచానికి చేరుతోందన్నారు. సమాచార విప్లవం ఈరోజు దేశాలన్నింటినీ దగ్గర చేస్తోందని పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల్లో సమాచార విప్లవం కీలక పాత్ర పోషిస్తోందని వెల్లడించారు. ఇంట్లో కూర్చొని అనేక కోర్సులు నేర్చుకుంటున్నారని తెలిపారు.

రాడార్ స్టేషన్ కోసం 2,900 ఎకరాల భూమి అప్పగింత

ఇది భారత నౌకాదళానికి సంబంధించిన వెరీ లో ఫ్రీక్వెన్సీ (వీఎల్ఎఫ్) రాడార్ స్టేషన్. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అటవీ ప్రాంతంలో శంకుస్థాపన చేశారు. రాడార్ స్టేషన్ నిర్మాణం కోసం ఇక్కడి అటవీ శాఖకు చెందిన 2,900 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం ఆరు నెలల క్రితం విశాఖపట్నం కేంద్రంగా పని చేస్తోన్న ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు అప్పగించింది. ఇక్కడ రాడార్ స్టేషన్‌తో పాటు టౌన్ షిప్‌ను నిర్మిస్తున్నారు. ఇందులో స్కూల్స్, హాస్పిటల్స్, బ్యాంకు, మార్కెట్ తదితర సదుపాయాలు ఉండనున్నాయి. ఈ టౌన్ షిప్‌లో 3,000 మంది వరకు నివసించే అవకాశం ఉంటుంది. ఉద్యోగులు, సిబ్బంది 600 మందికి పైగా ఉంటారు. ఈ వీఎల్ఎఫ్ కేంద్రాన్ని 2027 లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ట్రూడో ఆరోపణల్లో నిజం లేదు - భారత్

ఇంటర్నెట్ డెస్క్: కెనడాలో నేర కార్యకలాపాలకు భారత్ మద్దతు ఇస్తోందంటూ ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. అస్పష్టమైన ఆరోపణలు చేయడం, తిరస్కరిస్తే నిందలు మోపడం వంటి విధానాన్ని కెనడా మొదటి నుంచీ అవలంబిస్తోందని ఆరోపించింది. నిజ్జర్ హత్య కేసుకు సంబంధించి విశ్వసనీయమైన సమాచారాన్ని ఇచ్చామని కెనడా చేస్తున్న వాదనల్లో నిజం లేదని తెలిపింది. గతంలో చేసిన ఆరోపణల్లో భాగంగానే పాత విషయాలను ట్రూడో మళ్లీ తెరపైకి తెచ్చారని విదేశాంగశాఖ వర్గాలు పేర్కొన్నట్లు సమాచారం. "నిజ్జర్ హత్య కేసులో భారత్‌కు విశ్వసనీయమైన సాక్ష్యాధారాలను అందించామన్న కెనడా అధికారుల వాదనలో నిజం లేదు. అస్పష్టమైన ఆరోపణలు చేయడం, తిరస్కరిస్తే భారత్‌పై నిందలు మోపడం.. మొదటి నుంచి కెనడా విధానం ఇదే. దక్షిణాసియా వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి నేరస్థులను భారత ఏజెంట్లు ఉపయోగించుకుంటున్నారని కెనడా పోలీసుల ఆరోపణలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. కెనడాలోని భారత హైకమిషనర్‌తో గతేడాది చర్చలు జరిపిన తర్వాత.. ఇప్పుడు ఆయనను ట్రూడో ప్రభుత్వం లక్ష్యంగా చేసుకోవడం అసంబద్ధం" అని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కెనడా-భారత్ మధ్య తాజాగా చోటుచేసుకున్న పరిణామాలపై స్పందించిన ట్రూడో.. మళ్లీ పాత పాటే పాడారు. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్ల ప్రమేయం ఉందని తమ నిఘా వర్గాలు పేర్కొన్నాయని.. ఇందుకు సంబంధించి ఆధారాలు ఇచ్చామని అన్నారు. ఈ విషయంలో ఏజెంట్లపై చర్యలు, తదితర అంశాలపై చర్చించేందుకు భారత్ సహకరించడం లేదని ఆరోపించారు. ఈ క్రమంలోనే ట్రూడో వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది.

ఢిల్లీలో వాయుకాలుష్యం.. సీఎం ఉన్నత స్థాయి సమావేశం

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం పెరుగుతున్నది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి అతిశి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. భేటీలో పర్యావరణశాఖ మంత్రి గోపాల్‌రాయ్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్ల

తపస్ జిల్లా కార్యవర్గ సభ్యుల ఎన్నిక

దుబ్బాక ఆర్.సి(గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా అచ్చన్నపల్లి లక్ష్మీనారాయణ ఎస్.జి.టి ప్రాథమిక పాఠశాల వరిగుంతం తాండ , కుల్చారం మండలం.బి. మధుమోహన్ ఎం పి యు పి ఎస్ నాగపూర్, హవేలి ఘనపూర్ మండలం. డి. రమేష్ కుమార్ పి. డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కౌడిపల్లి, కౌడిపల్లి మండలం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో తపస్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

గ్రామాల్లో సిసి రోడ్లు మరియు పలు అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ

పోలవరం (గౌతమ్ న్యూస్): బుట్టాయిగూడెం మండలం కన్నాపురం,కామయ్యకుంట, కోయరాజమండ్రి ,లక్షుముదుగూడెం,బుట్టాయిగూడెం పంచాయతీ లలో గ్రామస్తులు గిరిజన నృత్యాలతో పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు గారికి ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు.. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు సందర్భంగా గ్రామాల్లో సిసి

రోడ్లు మరియు పలు అభివృద్ధి కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు గారు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ...ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శికరాటం సాయి గారు,జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగరికృష్ణ గారు, మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు గారు, ఏలేటి ఏడుకొండలు గారు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

హనుమంతుని గడ్డ ఆమ్ సెంటర్ ను పరిశీలించిన

సబ్ యూనిట్ ఆఫీసర్ వద్దే బోయిన శ్రీనివాస్

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా మున్సిపాలిటీ పరిధిలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మరియు ఆమ్ హనుమంతుని గడ్డ సెంటర్ను పరిశీలించి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆమ్ సెంటర్కు వచ్చే వివిధ రకాల జబ్బుల ను పరిశీలించి మందులు అందజేయాలని, అలాగే దీర్ఘ కాలిక వ్యాధులకు కూడా మందులు ఇవ్వాలి, షుగర్ బిపి టిబి లెప్రసీ సంబంధించిన వ్యాధులకు మందులు ఎప్పటికప్పుడు అందించాలి, అలాగే డ్రై డే ను పరిశీలించి త్రిమోపాస్ బ్లీచింగ్ చల్లాలని, గోపాల పురం నందు నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాలను పరిశీలించి సకాలంలో పిల్లలకు టీకాలు వేయాలని అలాగే పిల్లలకు ఇచ్చే టీకాలకు తగు జాగ్రత్త వహించాలని అంగన్ వాడి సెంటర్ నందు పిల్లలను పరిశీలించి రక్తహీనత కు గురికాకుండా చూడాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రవీందర్, ఎం.ఎల్ హెచ్పి దీపిక, మరియు ఏఎన్ఎం ఉమారాణి, అరుణ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్ తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపీపీ వర్ధంతి!!

నివాళులర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా పరిధిలోని శ్రీరంగాపురం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వర్గీయ లక్ష్మీనారాయణ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించిన వనపర్తి పిసిసి డెలిగేట్ మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్ , మార్కెట్ కమిటీ చైర్మన్, వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ మాజీ డిసిసి కార్యదర్శి తిరుపతయ్య , కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామిరెడ్డి , శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను బీసీలకు చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు, జిల్లాలో ఒక మంచి బీసీ నాయకుడు కోల్పోవడం జరిగిందని ఈ లక్ష్మీనారాయణ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,

సిత్ల తండా గ్రామపంచాయతీలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన

శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా ఈదులపూసంపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ సిత్ల తండా నందు ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించిన శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు. ముఖ్యఅతిథిగా సిత్ల తండా గ్రామపంచాయతీ కిషన్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ అజ్మీర మౌనిక, పంచాయతీ కార్యదర్శి హరి ప్రసాద్, గోర్ సేన నాయకులు నవీన్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని ఈ కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు. శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంట్రీ హాస్పిటల్ డి ఓ ఏ సహాయ వైద్యులు ఆంగోత్ అఖిల్, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజర్ ధారావత్ బాలు నాయక్, పిఆర్ఓ మోహన్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల యాజమాన్యాలతో ప్రభుత్వ చర్చలు జరపాలి!!

ఫీజు రియంబర్మెంట్స్ రాక మూతపడా కళాశాలలు!! విద్యార్థుల భవిష్యత్ నాశనం!! బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆరోపణ!!

బహుజన విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాల లో విద్యనభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల చెందిన విద్యార్థులకు ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్మెంట్స్ చెల్లించకపోవడం వల్ల కళాశాలలు మూతపడ్డాయని దీనివల్ల లక్షలాదిమంది డిగ్రీ చదువుతున్న విద్యార్థులు నాశనం అవుతున్నారని బహుజన విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ ఆరోపించారు, గత మూడు సంవత్సరాల నుంచి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు రియంబర్స్మెంట్ తో పాటు ఆర్ టి ఎఫ్ ఇవ్వకపోవడం మూలంగా కళాశాల యాజమాన్యాలు తమ తమ కళాశాలలో మూసివేయడం జరిగిందని దీనివల్ల విద్యార్థుల జీవితాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని విశ్వ వికాస్ డిగ్రీ కళాశాలను సందర్శించి విద్యార్థుల బాగోగులను ఇబ్బందులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు, పెండింగ్లో ఉన్న ఫ్లీజ్ రియంబర్మెంట్స్ స్కాలర్షిప్ బకాయిలను నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కళాశాలలకు నిధులు విడుదల చేయలేదని ఆయన ఆరోపించారు దీనివల్ల విద్యార్థులు తమ తమ సర్టిఫికెట్లు కోసం కళాశాలలో సకాలంలో సర్టిఫికెట్లు అందగా విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా తయారైందని ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్మెంట్స్ విడుదల చేయకపోవడం వల్ల కళాశాల భవనాలను అద్దెకట్టుకోలేక పెరుగుతున్న ధరలతో యాజమాన్యాలు కళాశాలలు మూసుకుంటున్నారని ఆయన అన్నారు, ఆర్థిక ఇబ్బందులతో డిగ్రీ కళాశాల యాజమాన్యాలు రాష్ట్రవ్యాప్తంగా నిరావధిక బంధు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందని కె, రామకృష్ణ అన్నారు, విద్యా బోధన అండగా విద్యార్థుల చదువులు వెనుకబడి పోతున్నాయని ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ బకాయిలను చెల్లించాలని దీనివల్ల సెమిస్టర్ పరీక్షల నిర్వహణ అలశమయ్యే ప్రమాదం ఉందని సెమిస్టర్ పరీక్షలు సకాలంలో నిర్వహించకుంటే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతారని ఆయన అన్నారు, ప్రభుత్వం చివరకు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్మెంట్సును ప్రభుత్వం చెల్లి కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు,

వరద బాధితుల బాధలు వర్ణనాతితం!!

గూడు చెదిరింది గుండె పగిలింది!! కుప్పకూలిన ఇండ్లు ఆదుకోని ప్రభుత్వం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గత నెల రోజుల క్రితం భారి నుంచి భారీ వర్షాల వల్ల జనజీవనం అతలాకుతలమైంది, దాదాపు పది రోజులపాటు

ఎడతెరిపు లేకుండా ఈ రాష్ట్రాన్ని ముంచెత్తిన వర్షంతో తెలంగాణ ప్రజలు ముఖ్యంగా స్లమ్ ఏరియా (మురికివాడలలో) నివసిస్తున్న ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో అటవీ ప్రాంతాలలో జీవిస్తున్న గిరిజన గిరి పుత్రులు భారీ వర్షాల దెబ్బకు ఇప్పటికీ కోల్పోలేకపోయారు, ఎక్కడ చూసినా కుంటలు చెరువు తెగిపోవడమే కాక ప్రాజెక్టులు కూడా గండిపడి వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది, ముఖ్యంగా వ్యవసాయ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతన్న ఈ వర్షాలకు కష్టపడి పండించుకున్న పంట చేతికి వచ్చే సందర్భంలో పూర్తిగా భారీ వర్షాలకు నేలమట్టమయింది, వ్యవసాయ పొలాల తో పాటు నివసిస్తున్న ఇల్లు కూడా కుప్పకూలి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నివసించడానికి ఇల్లులేక దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు, తెలంగాణలో కురిసిన భారీ వర్షాలను నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను మంత్రులను రంగంలోకి తిప్పిన తూతు మంత్రంగా తెలంగాణలో పర్యటించి మొక్కుబడిగా తెలంగాణ రాష్ట్రానికి ఆదుకునేందుకు అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయలేదని అందువల్లనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇప్పటికీ ఒక్క రూపాయి ఆర్థిక సహాయానికి నోచుకోలేకపోయాను, ప్రభుత్వ మాత్రం నష్టపోయిన రైతులకు

పదివేల రూపాయలను అందిస్తున్నట్లు చెప్పినప్పటికీ ఆ సహాయం కూడా కేవలం కంటి తుడుపుచర్యగా చెప్పండి చేతులు దులుపుకున్నదని విమర్శలు వస్తున్నాయి, కొన్ని లక్షల ఎకరాల పంటలు భారీ వర్షాలకు నష్టపోతే ప్రభుత్వం మొక్కుబడిగా సహాయం చేసిందని విమర్శలు వస్తున్నాయి, భారీ వర్షాలకు తెలంగాణ రాష్ట్రంలో దెబ్బతిన్న వ్యవసాయ పొలాలను కుంటలు చెరువులను తెగిపోయిన ప్రధాన రహదారులు రోడ్లు ,బ్రిడ్జిలు, ఇప్పటికీ ప్రభుత్వం మరమ్మతులు చేపట్టలేదు, ఎక్కడ చూసినా జనజీవనం అస్తవ్యస్తంగా అల్లకల్లోలంగా ఒక్కసారిగా వర్షాలకు ఉలిక్కిపడ్డప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం నిమ్మకునట్లు వ్యవహరిస్తున్నట్లు ప్రజలు అంటున్నారు, భారీ వర్షాల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి తెలంగాణలో జరిగిన నష్టాన్ని అంచనాలు తీసిన కేంద్ర ప్రభుత్వం బృందం వెంటనే 50 వేల కోట్ల రూపాయల ఆర్థిక

సహాయం ప్రకటించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, అంతేకాక తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఇల్లు కూలిపోయిన బాధితులకు గృహ నిర్మాణం పథకం కింద ఇల్లు నిర్మించాలని రైతులను ఆదుకోవడానికి ఎకరాకు 50 వేల చొప్పున ఆర్థిక సాయం చేసి తెగిపోయిన గుంటలు చెరువులను బ్రిడ్జిలను, డ్రైనేజీలను, విద్యుత్ స్తంభాలను వెంటనే మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు,

విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యత సాధించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత, యువత క్రీడల్లో నైపుణ్యతకు సీఎం కప్ మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోకి చేరుకున్న సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ. గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేయాలని, పల్లెల నుండి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న

లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ జిల్లా కేంద్రం చేరుకుంది. మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో , రెవెన్యూ, దేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, స్వాగతం పలికి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ

నిర్వహించబోతున్న సీఎం కప్ 2024 పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కల్పించే ఉద్దేశంతో ఈ టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్,కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా, కరీంనగర్ జిల్లా పెద్దపల్లి, ములుగు భూపాలపల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించారని, జిల్లాలో మహబూబాబాద్,

నెల్లికుదురు, తొర్రూరు, నుండి జనగామకు వెళ్తుందని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ యువత క్రీడల్లో వారి యొక్క సత్తాను చాటాలని అందుకు ముఖ్యమంత్రి కప్ మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం కప్ నోడల్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ కన్నం మధు, జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్, గోకుల్, రతన్ కుమార్ బోస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి రెడ్డి, జిల్లా అధికారులు, రాంబాబు నాయక్, కలెక్టరేట్లోని అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవీరభద్ర స్వామి వారి నీతిచంద్రిక పుస్తకం ఆవిష్కరణలో పాల్గొన్న

ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): బుధవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని వెంకటేశ్వర్లు బజార్ లోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో శ్రీవీరభద్ర స్వామి వారి నీతిచంద్రిక పుస్తకాన్ని రాసినటువంటి బాణాల వీరయ్య చారి రిటైర్ ఉపాధ్యాయులు రాసినటువంటి పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించిన మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్.

ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ బాణాల వీరయ్య చారి ఉపాధ్యాయ వృత్తిలో రిటైర్మెంట్ అయి సమాజానికి ఏదో విధంగా మంచి చేయాలి గొప్ప దృఢ సంకల్పంతోటి ఈ యొక్క శ్రీవీరభద్ర స్వామి నీతిచంద్రిక అనే పుస్తకాన్ని రాయడం చాలా గొప్ప విషయమని అలాగే ఈ యొక్క పుస్తకాన్ని రాయడానికి ఎంతో ఓర్పు సహనం కలిగి ఉండాలని అంతటి గొప్ప పుస్తకాన్ని రచించినటువంటి వీరయ్య చారి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ శ్రీ వీరభద్ర స్వామి నీతిచంద్రిక పుస్తకాన్ని రచించినటువంటి వీరయ్య చారి కి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ నాయకులు శాంతన్ రామరాజు, వెంకటేశ్వర్లు బజార్ మాజీ వార్డు మెంబర్ నారాయణ, అలాగే విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రజా కవులు మేధావులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 19న దిశా కమిటీ సమావేశం

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ :ఈనెల 19వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఐ డి ఓ సి కార్యాలయం లో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి , జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యులు, జడ్పీ చైర్మన్, శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ యొక్క సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

మెప్మా ఆర్పీ ల వేతనాలు 26 వేలు ఇవ్వాలి

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): పాల్వంచ : తెలంగాణ రాష్ట్రంలో మెప్మా అనుబంధం గా గత 20 ఏళ్లుగా గౌరవ వేతనం తో స్వయం సహాయక సంఘాలు కు తొడ్పాటు అందిస్తున్న రిషోర్స్ పర్సన్స్ కు ప్రస్తుతం ఇస్తున్నా గౌరవ వేతనం 6 వేలు నుండి కనీస వేతనాలు చట్టం ప్రకారం 26 వేలు అమలు చేయాలి అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.స్థానిక సిఆర్ భవన్ లో జరిగిన ఆర్పీ ల సమావేశం లో మొగిలి సంధ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో పాల్గొన్న నరాటి ప్రసాద్ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూప్స్ ఏర్పాటు. పొదుపు. ఋణం అందించటం. బిజినెస్ లోన్లు. స్వయం ఉపాధి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు. ఎన్నికలు డ్యూటీ లు.బ్యాంక్స్ రికవరీస్. మున్సిపాలిటీలో జరుగు సర్వే లు ఇంకా చాలా డిపార్ట్మెంట్ లకు చెందిన పనులు ఇస్తూ వెట్టి చాకిరీ ఆర్పీ ల తో ప్రభుత్వం చేపిస్తున్నారు అని అన్నారు, రోజంతా పని చేస్తున్న చాలని జీతం తో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు అని తక్షణమే ప్రభుత్వం మెప్మా పరిధిలో పనిచేస్తున్న ఆర్పీ ల వేతనాలు 26 వేలు ఇవ్వాలి అని. పిఎఫ్. బీమా సౌకర్యం, హెల్త్ కార్డు, యూనిఫామ్. ఐడి కార్డు, పెన్షన్. గ్రాడ్యూటీ, అందించాలి అని కోరినారు.ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచెర్ల జమలయ్య. ఉపాధ్యక్షులు బండి నాగేశ్వరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు విసంశెట్టి పూర్ణ చందర్ రావు. ఆడుసుమిల్లి సాయిబాబు. ఏఐటీయూసీ మండలం అధ్యక్షులు అన్నారపు వెంకటేశ్వర్లు. కార్యదర్శి ఇట్టి వెంకట్రావు. కాటారపు మంజుల, స్వరూప, సామ్రాజ్యం, కె.నాగమణి, సుభద్ర, శ్రీదేవి, టి రాణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు జర జాగ్రత్త !

షీ టీం సబ్ ఇన్స్పెక్టర్ కొమరయ్య.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ప్రభుత్వాలు ఎన్ని కఠిన చట్టాలను అమలు చేస్తున్న ఎక్కడో ఒకచోట ఆడపిల్ల మీద అఘాయిత్యాలు జరుగుతున్నాయి అని అందుకే ఆడపిల్లలు జర జాగ్రత్తగా ఉండాలి అని షీ టీం సబ్ ఇన్స్పెక్టర్ కొమరయ్య అన్నారు.కొత్తగూడెం మున్సిపల్ 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో " షీ టీంమరియు భరోసా టీం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడుతూ ఆడ పిల్లలు అపరిచితులతో మాట్లాడం చేయరాదని, ముఖ్యం గా ఫోన్ లలో చాటింగ్, పేస్ బుక్ లో ఫోటోలు పెట్టరాదని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 కు డైల్ చేసి సహాయం పొందాలి అని అన్నారు.ఈ సందర్భంగా భరోసా కౌన్సిలర్ రేణుకా మాట్లాడుతూ ప్రభుత్వం , దురదృష్టవశాత్తు ఆడపిల్లలకు, మహిళలకు ఏదైనా జరిగితే న్యాయ సహాయం , సలహా కోసం భరోసా సెంటర్ నెలకొల్పింది అని, దానిని ఉపయోగించుకొని న్యాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నీలా, నసరత్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత

గంభీరావుపేట,(గౌతమ్ న్యూస్): సముద్రలింగాపూర్ గ్రామానికి చెందన మల్లరపు ప్రవళిక రాజు లకు ప్రభుత్యం నుండి వచ్చిన 60,000 చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, గ్రామ శాఖ అధ్యక్షుడు రామచంద్రంతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా అనారోగాలతో ఖర్చుల పాలై బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం చేస్తుందన్నారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, మాజీ ఎంపీటీసీ పర్షరాములు, భాస్కర్, మోహన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సిసిఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి!!

పత్తికి మద్దతుధర గుజరాత్ తరహా తెలంగాణలో ఇవ్వాలి. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని, గుజరాత్ రాష్ట్రంలో పత్తికి క్వింటాలు ఇస్తున్న మద్దతుధర తెలంగాణ

రైతులకు ఇవ్వాలని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు, బుధవారం తెలంగాణ రాష్ట్ర పార్టీ తెలంగాణ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుజరాత్ లో ఉన్న పత్తి ధర తెలంగాణ రైతుల పత్తికి ఇవ్వాలని అన్నారు,తెలంగాణ నుండి కేంద్రమంత్రులు ఇద్దరూ ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,రాష్ట్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఇంకా ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు, వానల మూలంగా పత్తిని స్టాక్ పెట్టుకోలేక తెలంగాణ రైతులు సతమతం అవుతున్నారుదళారుల చేతుల్లోకి రైతులను నెట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు దిక్కులేని పరిస్థితులలో రైతులు మద్దతుధర క్వింటాలు పత్తికి రూ.7521 కి బదులు రూ.5500కు అమ్ముకుంటున్నారని గుజరాత్ రాష్ట్రంలో క్వింటాలు పత్తి రూ.8257కు కొంటున్నారని గుజరాత్ పత్తికి రూ.8257 ఎందుకు ? తెలంగాణ రైతులకు రూ.7521 ఎందుకని ప్రశ్నించారు, గుజరాత్ రైతులే దేశభక్తులా ?

తెలంగాణ రైతులు అభ్యున్నతికి కృషిచేయడం లేదా ?రాష్ట్రానికి ఉన్న ఇద్దరు కేంద్రమంత్రులు ఎన్నడైనా రైతుల సమస్యల మీద దృష్టి పెట్టని ఈ ప్రభుత్వం దుర్మార్గంగా పనిచేస్తుందని ఆయన ఆరోపించారు,కేసీఆర్ మీద విమర్శలు చేయడం తప్ప మీరు ఇంత వరకు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు,ఇద్దరు కేంద్ర మంత్రులు వెంటనే గుజరాత్ లో ఉన్న పత్తి ధరతెలంగాణకు అందేలా కృషిచేయాలి. వెంటనే సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మూసీ ప్రక్షాళనకు అడ్డొస్తే పండబెట్టి తొక్కుతా .. దగ్గరుండి పనిచేయిస్తా అంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది ఆధారపడ్డ వ్యవసాయ రంగం పట్ల బాధ్యత లేదా అంటూ ఆయన ఘాటుగా విమర్శించారు, ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయలేదని రైతు భరోసా జాడకూడా లేదని క్వింటాలుకు రూ.500 వడ్ల బోనస్ ఊసులేదు .. పండిన ధాన్యానికి బోనస్ కోసం వడ్ల నాణ్యత పేరుతో ఆంక్షలు విధిస్తున్నారని ఆయన ఆవేదన చేశారు,ఒక్కనాడైనా తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం సీఎం, వ్యవసాయ శాఖా మంత్రి డిమాండ్ చేశారా అన్నారు,లాంగ్ స్టేబుల్ పేరుతో గుజరాత్ పత్తి నాణ్యత అంటున్నారు . తెలంగాణ పత్తి కన్నా గుజరాత్ పత్తి నాణ్యమైనది కాదని సీసీఐ వెల్లడించిన సంగతి ఆయన గుర్తు చేశారు,పేదల ఇండ్లు కూల్చడమే ఈ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యతనా ప్రభుత్వాన్ని నడపడానికి అప్పులు తెస్తున్నాం అని చెబుతూ .. రూ.లక్షన్నర కోట్లతో మూసీని ప్రక్షాళన చేస్తాం అని చెప్పడం దేనికి సంకేతం అని అన్నారు, ప్రభుత్వమే పేదల ఇండ్లను కూలగొడుతూ నేరపూరిత చర్యలకు దిగడం సమంజసమేనా ? నాలుగేళ్ల పిల్లలు కూడా తమ పుస్తకాలు తీసుకుంటాం అని కోరితే రాతిగుండెలు కూడా కరుగుతాయి .కానీ ఈ ప్రభుత్వానికి మాత్రం కరగడం లేదు ప్రజల ఇండ్లు కూల్చడం విప్లవచర్యనా ? రేవంత్ ను విప్లవకారుడుగా పోల్చడం అవివేకం అన్నారు, విధ్వంసపాలకుడుగా రేవంత్ చరిత్రలో నిలబడతాడు కేసీఆర్ ప్రభుత్వం మీద తొమ్మిదిన్నరేళ్లలో ఒంటికాలితో లేచిన మేధావులు ఇప్పుడెందుకు నోరుమూసుకున్నందుకు సిగ్గుతో తలవంచుకోవాలి .. ప్రజల జీవితాలు అతలాకుతలం అవుతుంటే వారు ఎక్కడున్నారని ఆయన అన్నారు,బీఆర్ఎస్ పార్టీ హయాంలో ప్రభుత్వ మద్దతు ధరకు మించి ప్రైవేటులో పత్తిని రైతులు అమ్ముకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేవలం 44 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారు .. బీఆర్ఎస్ హయాంలో రైతులను ప్రోత్సహించి 60 లక్షల పైచిలుకు ఎకరాలకు పత్తి సాగును పెంచామని పత్తి విస్తీర్ణం పెంపునకు తెలంగాణ ఏర్పాటు తర్వాత తీవ్రంగా కృషి చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు, తెలంగాణ పత్తి నాణ్యతతో సీసీఐ ఖ్యాతి పెరిగింది అని .. సీసీఐకి వచ్చిన అధిక లాభాలు తెలంగాణ పత్తి నాణ్య మూలంగానే లభించాయని సాక్షాత్తూ సీసీఐ అధినేత గతంలో చెప్పారు,తెలంగాణ భవన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలని, గుజరాత్ లో క్వింటాలు ఇస్తున్న మద్దతుధర తెలంగాణ రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, తో పాటు మాజీ కార్పోరేషన్ చైర్మన్ రజనీ సాయిచంద్, బీఆర్ఎస్ నేత కురువ విజయ్ తదితరులు పాల్గొన్నారు ,వనపర్తి టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు,

సమీక్షలు,కమిటీలతో కాలక్షేపం!!

నిధుల కొరతతో నిలిచిన పథకాలు!! అభినేత్రి జన్మదిన సాక్షిగా మాయమాటలు!!

నాగర్ కర్నూల్ వనపర్ బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం డిసెంబర్ లో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 2023 డిసెంబర్ 9 కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు అధినేత్రి శ్రీమతి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ఏకకాలంలో 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ తో పాటు రైతు భరోసా పథకం కింద ఎకరాకు 7500 రూపాయలు చెల్లిస్తామని ప్రతి హామీని కూడా వెంటనే అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం 2024 డిసెంబర్ 9 తేదీ రోజు శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం జరుపుకోవడానికి సమయం దగ్గర పడుతున్న కూడా సోనియాగాంధీ

జన్మదినం పేరుతోన ఇచ్చిన హామీలను ఆమె జన్మదినం సాక్షిగా ప్రభుత్వం నీరుగార్చి నట్టేట ముంచిందని రాష్ట్రంలోని ప్రజలు విమర్శిస్తున్నారు, గత ప్రభుత్వం టిఆర్ఎస్ 10 సంవత్సరాలలో పరిపాలనలో ప్రజల లో వ్యతిరేకత వచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సంవత్సర కాలం పూర్తి కాకముందే తెలంగాణలో రైతాంగం నిరుద్యోగ యువతీ యువకులు, కార్మికులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీ మహిళలు వ్యతిరేకతతో ఉన్నట్టు తెలుస్తుంది, ఇష్టం వచ్చిన హామీలు దాదాపు 3 లక్షల కోట్ల రూపాయల ఖర్చుతో కూడుకున్న హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చి అధికారమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చింది, కేవలం ఉచిత బస్సు ప్రయాణం , గృహ జ్యోతి, పథకాలు తప్ప ఇప్పటివరకు ఆరు గ్యారంటీలు పథకాలతో పాటు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ,

సమావేశాల పేరుతో నాలుగు నెలల సమయం గడిచిపోయింది ఇప్పటికి రైతు భరోసా పైన స్పష్టత రాలేదు, అదేవిధంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం లబ్ధిదారుల ఎంపిక చేయుటకు కూడా గ్రామస్థాయిలో పట్టణస్థాయిలో కమిటీల పేరుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసం చేయడానికి కుట్ర చేస్తుందని తెలుస్తుంది, ఏ పథకం అమలు చేయాలన్న కమిటీల పేరుతో నా సమీక్ష సమావేశాల పేరుతోనా ఈ ప్రభుత్వం సంవత్సరకాలం వృధాగా గడిపిందని రాష్ట్రంలోని ప్రజలంటున్నారు, ఇచ్చిన హామీలను అమలు చేయలేక నిధుల కొరతతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు

వానాకాలం, పూర్తయి యాసంగి పంటకు రైతులు సిద్ధమైన కూడా రైతు భరోసా నిధులు విడుదల చేయలేదు, వీటితోపాటు కౌలు రైతులకు రైతు కూలీలకు 12 వేల రూపాయలు మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు, ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తున్న బాలికలకు స్కూటీలు, 10 లక్షల రూపాయల తో ఆరోగ్యశ్రీ పథకం ఎక్కడ అమలవుతుందని, రైతు బీమా పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఎక్కడ ఉన్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, వీటితోపాటు కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చూస్తే భయంకరం ఆశ్చర్యం కలిగిస్తుంది, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదినం పేరుతోన కాలయాపన చేస్తుంది, అంతేకాక రైతు భరోసా పథకం అమలు చేయలేక దాదాపు జిల్లా స్థాయిలలో సమీక్ష సంక్షేమంలో నెట్టివేయబడ్డాయి, అందుకే ప్రభుత్వం కాలయాపన చేయుటకు కమిటీలను వేస్తూ సమయం వృధా చేస్తుందని విమర్శలు వస్తున్నాయి, దాదాపు రైతు రుణమాఫీకి రైతు భరోసా కు, ఇతర ఉచిత పథకాలను అమలు చేయుటకు ప్రభుత్వానికి వెంటనే 60 వేల కోట్ల రూపాయలు అత్యవసరంగా అవసరం ఉన్నట్లు తెలుస్తుంది, ఈ నిధులు ఏ విధంగా ప్రభుత్వం సమకూరుస్తుందో అర్థం కావడం లేదు, రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఇప్పటివరకు ఆసరా పెన్షన్లు, వితంతు ,వికలాంగుల పెన్షన్లు కూడా ప్రభుత్వం రెట్టింపు చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వవలసిన పెన్షన్ కూడా సకాలంలో ఇవ్వడం లేదు పెన్షన్లు రాక గ్రామీణ ప్రాంతాలలో తినడానికి తిండి లేని ఆలన పాలన లేని అభాగ్యులు వృద్ధులు వితంతులు పస్తులు ఉంటున్నట్టు

తెలుస్తుంది, కేవలం పెన్షన్ తోనే జీవిస్తున్న పేద ప్రజలకు ఈ ప్రభుత్వం శాపంగా తయారయింది, గ్రామాలలో పట్టణాలలో గత రెండు మూడు నెలల క్రితం భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు ఇండ్లు నష్టపోయిన వ్యవసాయ పంటపొలాలను పరిశీలించి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించలేకపోయింది, ఇప్పటివరకు గ్రామాల్లో పరిశుభ్రత పడకేసింది, ఎక్కడ చూసినా అపరశుభ్రతతో కంపు వాసనతో ప్రజలు నిత్యం అంత రోగాల బారిన పడుతున్నారు, సంక్షేమ పథకాలతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల పైన శ్రద్ధ పెట్టడం లేదని అందువల్లనే విద్యాశాఖ తో పాటు, నీటిపారుదల శాఖ, రక్షత మంచినీటి సరఫరా, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, విద్యుత్, శాఖలతోపాటు ఇతర అనేక ముఖ్యమైన ప్రభుత్వ శాఖల్లో అభివృద్ధి కుంటుపడిపోయినట్లు తెలుస్తుంది, నిధులు లేకపోవడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయి, ప్రభుత్వం మాత్రం పేరు గొప్ప తీరు దిబ్బ అన్న చందంగా తయారయింది, ఇప్పటికైనా ప్రభుత్వం 2024 డిసెంబర్ 9 సోనియాగాంధీ జన్మదినం వరకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో సోనియాగాంధీ మీద ప్రమాణం చేసి ఈ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని ప్రజలు కోరుతున్నారు,

నాలుగు జిల్లాల గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను జయప్రదం చేయండి

గార్ల (గౌతమ్ న్యూస్): స్థానిక మండల పరిధి మర్రిగూడెం గ్రామంలో శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 18వ తేదీ నుండి 20 వరకు నిర్వహిస్తున్న నాలుగు జిల్లాల గ్రామీణ స్థాయి కబడ్డీ,డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలను జయప్రదం చేయాలని బంజార యువజన సేవా సంఘం కమిటీ మీడియా సమావేశంలో తెలిపారు. ఆ సమావేశంలో బంజారా యువజన సేవా సంఘం అధ్యక్షుడు భూక్య రాంసింగ్ మాట్లాడుతూ...మండలంలోని మంరిగూడెం గ్రామంలో వార్షికోత్సవ క్రీడలకు సంబంధించిన వెంకటేశ్వర మిని స్టేడియంలో జరుగుతాయని అన్నారు. మహబూబాబాద్,ఖమ్మం, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కబడ్డీ పోటీలకు 500 రూపాయలు ఎంట్రీ ఫీజు ఉంటుందని అన్నారు. మొదటి బహుమతి 20000,రెండవ బహుమతి 15000,మూడవ బహుమతి 10000, నాల్గవ బహుమతి 5000,డ్యాన్స్ బేబి డ్యాన్స్ లకు ఎంట్రీ ఫీజు 200 రూ,లు కాగా, మొదటి బహుమతి 5000,రెండవ బహుమతి 3000, మూడవ బహుమతి 2000 ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.ఆసక్తి గల క్రీడా కారులు ఈ నెల 17 తేదీ లోగా టీం పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు మాళోత్ శాంతి కుమార్: 9492064002,భూక్య రమేష్:9010943242 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ మాళోత్ శాంతికుమార్, కార్యదర్శి బాదవత్ చిన్ననాయక్, కమిటీ సభ్యులు బోడ శ్రీకాంత్,బాధవత్.చంటి,గోపి తేజావత్.తరుణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

గంభీరావుపేట, 16 అక్టోబర్ (రాజ్యపాలన):(గౌతమ్ న్యూస్): మాచారెడ్డి మండలం ఈసాయిపేట గ్రామానికి చెందిన గుడ్లవల్లి ప్రకాష్ (55) అనే వ్యక్తి మానేరులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన బుదవారం వెలుగు చూసింది. పోలీసులు, మృతుని భార్య తెలిపిన వివరాల ప్రకారం ఇసాయిపేట గ్రామానికి చెందిన ప్రకాష్ కూలి పని చేసుకుని జీవిస్తుండేవాడు. రెండు సంవత్సరాల క్రితం కూతురి పెళ్లి కోసం కోసం చేసిన అప్పులు, భార్య అనారోగ్యం రీత్యా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తెలిసిన వారి దగ్గర అప్పులు చేసాడన్నారు. సంవత్సరం నుండి అప్పులు ఎలా తీర్చాలి అంటూ భాద పడుతుండేవాడు. ఎప్పటిలాగే సోమవారం కూలీ పని నిమిత్తం ఇంట్లో నుండి వెళ్లి సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో తన కొడుకు రాహుల్ తో కలిసి పలు చోట్ల వెతకగా, మంగళవారం ఉదయం నర్మల డ్యాం వద్ద మృతుని చెప్పులు, చొక్కా కనిపించినాయని, అనుమానంతో డ్యాంలో చూడగా తన భర్త డ్యాం లో నీటి పై తేలియాడుతూ కనిపించాడని తెలిపింది. తన భర్త అప్పుల బాధతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడని మృతుని భార్య నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై శివ కుమార్ తెలిపారు.

ఆల్ ఇండియా పబ్లిక్ సెక్టార్ అతనెటిక్ మీట్ షార్ట్పుట్ లో సిల్వర్ మెడల్ సాధించిన

సింగరేణి కార్పొరేట్ ఉద్యోగిని కె.మన్విత.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఈనెల 16 నుండి 18 వరకు మహారాణా ప్రతాప్ స్పోర్ట్స్ కాలేజ్, డెహ్రాడూన్, ఉత్తరాఖండ్ జరుగుతున్నటువంటి ఆల్ ఇండియా పబ్లిక్ సెక్టార్ అథ్లెటిక్ మీట్ 2024-25 లో షాట్పుట్ లో కె.మాన్విత సిల్వర్ మెడల్ సాధించింది. సింగరేణి చరిత్రలోనే పబ్లిక్ సెక్టార్ లో ఇండివిజల్ విభాగంలో రజత పథకాన్ని సాధించి చరిత్ర సృష్టించిన కే మన్విత సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ లోని ఎస్టేట్ విభాగంలో ఉద్యోగిని.

మాలలారా హక్కులను కాపాడుకోవడం కోసం మేల్కొండి

మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం

గంభీరావుపేట,(గౌతమ్ న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లు తొలగించే ప్రయత్నంలో భాగంగా ఎస్సీలను విడగొట్టి పరిపాలించే ప్రయత్నం చేస్తున్నరని మండల కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం మాట్లాడుతూ దళితులు ఐక్యంగా ఉండి, హక్కులను కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. రాజ్యాధికారం కోసం ఏకమై కొట్లాడాలి తప్ప, విడిపోతే అగ్రవర్ణాలు అధికారంలో రానీయకుండా చేస్తారని అన్నారు. రిజర్వేషన్ల పెంపు కోసం పోరాడాలి తప్ప పంపకాలు చేసుకొని విడిపోతే నష్టం తప్ప లాభం లేదన్నారు. రిజర్వేషన్ల శాతాన్ని పెంచేందుకు పోరాడాల్సిన సమయం అన్నారు. న్యాయమైన రిజర్వేషన్ల కోసం మాలలంతా ఏకమై ఐక్యమత్యంతో సత్తా చాటే విధంగా క్షేత్రస్థాయి నుండి ప్రజాప్రతినిధులు అందరు కలిసి ఏకమవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక జిల్లా నాయకులు మల్యాల రాజ్వీర్, నాయకులు దోసల శంకర్ తోడేటి సుదర్శన్, దోసల రవి, బరిగెల జీవన్, టేకు మల్ల చిన్న, తుమ్మల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

డయాలసిస్ యూనిట్ ను ప్రారంభించిన

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): పాల్వంచ : పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో యూనిట్ను ప్రారంభించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని రూ: 79 లక్షలతో ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభిస్తానని పాల్వంచలో డయాలసిస్ యూనిట్ రావడంతో రోగుల బాధలు తీరుతాయని,విద్య, వైద్యంకు నా మొదటి ప్రాధాన్యత ఇస్తానని అదేవిధంగావైద్యులు, సిబ్బంది రోగులతో బాధ్యతయుతంగా వ్యవహరించాలి ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డాక్టర్ రవి బాబు, సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్రావు, సాయిబాబా, ఉప్పుశెట్టి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరిన "సీఎం కప్" క్రీడాజ్యోతి

ముఖ్యఅతిథిగా తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : విద్యార్థులు మరియు యువత దృష్టిని క్రీడల వైపు మళ్లించి క్రీడా తెలంగాణగా తీర్చిదిద్దటమే ఈ సీఎం కప్ ముఖ్య ఉద్దేశం అని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చేరుకుంది. ఈ క్రీడాజ్యోతి ర్యాలీకి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ మరియు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ కొత్తగూడెం చలమల శ్రీనివాసరావు మెమోరియల్ పార్కు వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం జండా ఊపి టార్చ్ రిలే ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులు మరియు యువత దృష్టి క్రీడలపై తీసుకువెళ్లి క్రీడా తెలంగాణ గా తీర్చిదిద్దటమే ఈ సీఎం కప్ లక్ష్యం అన్నారు. జిల్లాలో క్రీడాకారులకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు.గతంలో పెండింగ్ లో ఉన్న ఇండోర్ స్టేడియం పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్పోర్ట్స్ అథారిటీ కి సంబంధించి అనువైన స్థలాన్ని సూచిస్తే క్రీడాకారులకు అన్ని సౌకర్యాలతో క్రీడా మైదానం రూపొందించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సీఎం కప్ ద్వారా ఎంతో మంది మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తారన్నారు. ఈ సీఎం కప్ అనంతరం సుమారు 500 మంది క్రీడాకారులు బయటకు వస్తారని, వారందరికీ అకాడమీలో శిక్షణ ఇచ్చి రాబోయే కాలంలో ఒలంపిక్స్ క్రీడలలో పథకాలు సాధించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికోరిక అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుత అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. మన జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మన రాష్ట్రానికి, మన జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు.జిల్లాలో ఏ మూల చూసిన మంచి అథ్లెటిక్స్ ఉన్నారు అని అన్నారు. ఒకవైపు ఇల్లందు మరియు భద్రాచలం పవర్ లిఫ్టింగ్ కు హబ్ లా ఉన్నాయన్నారు. మన జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో కూడా మంచి రోడ్లు ఉన్నాయని జిల్లాలోని విద్యార్థులు మరియు యువత సైక్లింగ్ పై కూడా దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా ఫుట్బాల్, వాలీబాల్, హాకీ తదితర క్రీడల్లో ఇంకా ఎక్కువ ప్రావీణ్యం సంపాదించాలన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచనలతో రాష్ట్రాన్ని క్రీడా తెలంగాణగా మార్చేందుకు యువతను క్రీడ రంగం వైపు మళ్లించేందుకు, పాఠశాలలో వ్యాయామ విద్యను ఒక ప్రణాళిక బద్ధంగా తీసుకువెళ్తూ గ్రామీణ క్రీడలను వెలికి తీసే విధంగా ఈ సీఎం కప్ ను రూపొందించడం జరిగిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంటేనే క్రీడాకారుల జిల్లా అని, దేశంలో అత్యధికంగా క్రీడాకారులు ఈ ప్రాంతం నుండి ఉన్నారు అని తెలిపారు. జిల్లాను క్రీడారంగంలో ముందుకు తీసుకువెళ్లే బాధ్యత ఒక క్రీడా ఉపాధ్యాయుడిగా తన మీద ఉందని తెలిపారు. ఈ ర్యాలీలో డి.ఎస్.పి రెహమాన్, క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.మహిధర్, కోశాధికారి రాసపల్లి రాజేంద్రప్రసాద్, వివిధ క్రీడా సంఘాల క్రీడాకారులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు మరియు అధికారులుతదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో సహపంక్తి భోజనాలు నిర్వహించిన

కొత్తగూడెం ఏరియా సింగరేణి యాజమాన్యం.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తేదీ. 16.10.2024 బుధవారం న కొత్తగూడెం ఏరియా లోని జనరల్ మేనేజర్ కార్యాలయములోని ఉన్న అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రులు పురస్కరించుకోని నిర్వహిస్తున్న మహా అన్నదానం కార్యక్రమమును ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం షాలెం రాజు మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా సింగరేణి ప్రాంతాలన్నిటిలోకి మత సామరస్యానికి ప్రతీక అని, ఒకరిని ఒకరు గౌరవిస్తూ అన్నీ మతాల వారు అన్ని పండుగలను కలిసి జరుపుకునే సంప్రదాయం చాలా గొప్పదని అన్నారు. దసరా సందర్భంగా దేవీ నవరాత్రులను ముగించుకొని కొత్తగూడెం ఏరియాలోని ప్రతీ గని / డిపార్ట్మెంట్ లలో సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసుకొని అందరినీ ఆహ్వానించి మనమంతా ఒక్కటే అని ఐక్యతను చాటడమే ఈ మహా అన్నదానం భోజనాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అనంతరం దసరా ఉత్సవాల సందర్భంగా నిర్వహించినటువంటి సహపంక్తి భోజనాలకు హాజరై కార్మికులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, జిఎం (ఈ%డ%ఎం) అండర్ గ్రౌండ్ మైన్స్ వై. రఘురామి రెడ్డి, జిఎం (ఐటి) జి. రామ్ కుమార్ రావు, జిఎం (ఈ%డ%ఎం) సిహెచ్ పిఎస్ ఎం. తిరుమల రావు, ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కే.హన సుమలత, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, డిజిఎం(ఐఈడి) ఎన్. యోహాన్, ఏజెంట్ పివికే.5ఇంక్లైన్ బి.రవీందర్, పిఓ జికేఓసి శ్రీ రమేష్, ఏరియా సేఫ్టీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఎస్.ఓ.ఎమ్ ఎన్విరాన్మెంట్, టి.సత్యనారాయణ, కొత్తగూడెం ఏరియా లోని అధికారులు మరియు యూనియన్ ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు సూపర్వైసర్, ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు కొత్తగూడెం పరిసర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి రవాణా చేయాలి

సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.బలరాం.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): సింగరేణి భవన్ : ఇకపై రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి రోజుకు 17.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపులో ప్రతీ ఉద్యోగి కీలకమే గైర్హాజరీలు చేసే వాళ్లపై వేటు తప్పదు నూతన ఉద్యోగులందరూ విధిగా భూ గర్భ గనుల్లో పనిచేసేలా చూడాలి క్రమశిక్షణ, సమయపాలనతో ప్రతీ ఒక్కరూ కంపెనీ ఉన్నతికి కృషి చేయాలి అన్ని ఏరియాలో జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి పాత్ర చాలా కీలకమని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కంపెనీ నిర్దేశించుకున్న ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు ప్రతీ ఒక్కరూ సమన్వయంతో పనిచేయాల్సిందేనని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన మంగళవారం సాయంత్రం అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఏరియాలు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో వెనకబడి ఉండటంపై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు.. ఉత్పత్తిలో వెనకబడి ఉన్న సంబంధిత ఏరియా జీఎంల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి భారీ వర్షాల వల్ల కొంత నష్టం వాటిల్లిందని, దీన్ని అధిగమించడానికి ఇకపై రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. రానున్న 165 రోజులు ఉత్పత్తి లక్ష్య సాధనకు అతికీలకమన్నారు. రోజుకు 17.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించేలా చూడాలన్నారు. ప్రతీ రోజూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాల్సిన తరుణంలో యువ కార్మికులు విధులకు గైర్హాజరు అవుతుండటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులను సరిగా నిర్వహించకపోవడం, సమయపాలన పాటించకపోవడం, గైర్హాజరు వంటి విషయాలు తన దృష్టికి వచ్చాయని, ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎందరో నిరీక్షిస్తున్నారని, కానీ, సింగరేణిలో ఉద్యోగ అవకాశం లభించినా డ్యూటీ సరిగా చేయకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ నేపథ్యంలో చాలాకాలంగా విధులకు రానివాళ్లను విధుల నుంచి తొలగించడానికి వెనకాడబోమన్నారు. గైర్హాజరీల వల్ల ఇతర ఉద్యోగులపై పనిభారం పెరుగుతోందని, అలాగే ఉత్పత్తి లక్ష్యాలపైనా ప్రభావం చూపుతోందన్నారు. పని సంస్కృతిని మెరుగుపరిచేందుకు వీలుగా నూతన ఉద్యోగులందరినీ విధిగా ఐదేళ్ల పాటు భూగర్భ గనుల్లో పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల నిర్వహించిన ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర అవగాహన సదస్సులోనూ పలువురు సీనియర్ కార్మికులు ఈ విషయంపై అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపారు. ప్రతీ అధికారి కూడా క్షేత్ర స్థాయిలో ఉంటూ ఉత్పత్తి సాధనకు కృషి చేయాలన్నారు. ఇప్పటికే వర్షాల వల్ల, ఇతర కారణాలతో ఉత్పత్తి లక్ష్యాల సాధనలో 10% వెనుకబడి ఉన్నామని, దీనిని పూడ్చుకోవడంతోపాటు నెలవారి లక్ష్యాలు కూడా సాధించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దీనికోసం గనులవారీగా ప్రణాళికలు రూపొందించుకొని అమలు జరపాలన్నారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, జి.వెంకటేశ్వరరెడ్డి, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్ , కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడ్డ వారిపై అధికారుల చర్యలేవి

అధికారు అక్రమాలకు సపోర్ట్ చేయడంసరైన పద్ధతి కాదు. నిర్లక్ష్యం వహించిన అధికారులను సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలి. అసైన్డ్ భూమిలో వెంచర్ రోడ్ లను తొలగించాలి. సిపిఎం మండల కమిటీ డిమాండ్.

కొండాపూర్ (గౌతమ్ న్యూస్): మండల పరిధిలోని మాందాపూర్ గ్రామంలో రిదిరా జెన్ వెంచర్ డిటిసిపి, రేరా అనుమతులు లేకుండా విల్లను నిర్మించడం సరైనది కాదని సిపిఎం పార్టీ కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పర్యటించి డిప్యూటీ తాసిల్దార్కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నర్సిములు మాట్లాడుతూ మాందాపూర్ మునిదేవుని పల్లి, మనసాన్పల్లి, తదితర గ్రామాలపై వివిధ పత్రికల్లో గత మూడు సంవత్సరాల నుండి అక్రమ వెంచర్ పై వరుస కథనాలు ప్రచురించిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించడం సరికాదని అన్నారు. ఇకనైనా స్పందించి అక్రమంగా నిర్మిస్తున్నటువంటి విల్లాలను రేకుల షెడ్లు,రోడ్లు నామ మాత్రం కూల్చివేతలు కాదు పూర్తిగా విల్లాలను కూల్చావేయాలన్నారు. కూల్చివేయాలన్నారు.మాందాపూర్ రైతులు పొలాలకు వెళ్లేటువంటి నక్షబాటను కబ్జా చేసి అందులో కొంతమందికి తిపి మాటలు చెప్పి దాటుకునే ప్రయత్నం చేస్తున్న రిదీరా జెన్ వెంచర్ యాజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనేక సందర్భాలలో సంబంధిత అధికారులకు విన్నవించిన ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. రిదిరా జెన్ వెంచర్ యాజమాన్యం దగ్గర ఆమ్యామ్యా లకు ఆశపడి అధికరులు సహకరిస్తున్నారని వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేయబడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె రాజయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఓబి కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా సింగరేణి ప్రకటించిన లావాల బోనస్ 5000 రూపాయలు కార్మికులందరికీ వర్తింపజేయాలి:జేఏసీ

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): సింగరేణి ప్రకటించిన లాభాల బోనస్ ఓబీలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి వర్తింపజేయాలని కోరుతూ బుధవారం టేకులపల్లి మండలం కోయగూడెం ఓసి ఎల్ ఎస్ ఎన్ కంపెనీ కార్మికులతో జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ అధ్యక్షత జరిగింది ఈ సమావేశం లో మండల జేఏసీ కన్వీనర్ లక్కినేని సురేందర్ రావు, భూక్యా దళ్ సింగ్, వీరబ్రహ్మచారి, హార్జ్ లు మాట్లాడుతూ సింగరేణి వందల సంవత్సరాల చరిత్రలో కష్టపడుతున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఎన్నో ఉద్యమాల తర్వాత లాభాల బోనస్ సాధించుకుంటే,టేకులపల్లి మండలం కోయగూడెం ఎల్ ఎస్ ఎన్ కంపెనీ వారు సుమారు 350 మంది కార్మికులకు గాను 160 మందికి మాత్రమే బోనసులు ఇచ్చి మిగతావి ఇవ్వకపోవడంలో అంతర్వేమిటో తెలియజేయాలని వారు ప్రశ్నించారు. 160 మందికి లాభాల బోనస్ లు ఇచ్చారు. రెండు సంవత్సరాలుగా చేస్తున్న రెగ్యులర్ మస్టర్లు ఉన్న కార్మికులకు కూడా లాభాల బోనస్సు పడలేదని వారు అన్నారు. లాభాల బోనస్సు రాష్ట్ర మొత్తం పడ్డ కోయగూడెం ఓసి లో పడలేదని అయినా ఇక్కడ ఆందోళన చేస్తామన్నారు ఈ కార్యక్రమం లో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు,యాకూబ్ షావలి,రామ్ సింగ్ ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాయం, వెంకన్న,సుందర్,కార్మికులు,కార్మిక సంఘం నాయకులు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రైతు బాగా కోసం నిరంతర కృషి

:- మక్తల్ ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి

మాగనూర్(గౌతమ్ న్యూస్): పౌర సరఫరాల సంస్థ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఆ నాడు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, ఈ నాడు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత మన ప్రజా ప్రభుత్వానికే సాధ్యం అని అన్నారు. నేడు ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా వరి సన్న రకాలకు వరంగల్ రైతు డిక్లరేషన్ లో బాగంగా ఇచ్చిన హామీ మేరకు 500/- బొనస్ ను కూడా అందించనున్నాం అని తెలియజేశారు. అధికారులు ఎలాంటి తప్పిదాలు జరగకుండా రైతులకు సంచులను అందించి, వారి అకౌంట్ లో త్వరగా డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సుంచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ధ్వజస్తంభ పునః ప్రతిష్ట మహోత్సవం

(గౌతమ్ న్యూస్): గార్ల అక్టోబర్ 16 మండల పరిధి మర్రిగూడెం శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయం నూతన ధ్వజస్తంభాన్ని పునః ప్రతిష్టించారు. బుధవారం మండల పరిధి మర్రిగూడెం శ్రీ వేట వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం ఎదుట యాదాద్రి ప్రధాన అర్చకులు డాక్టర్ లక్ష్మీనరసింహచార్యుల చేత, స్థానిక అర్చకులతో పాటుగా అత్యంత శక్తివంత యంత్ర ప్రతిష్ట అష్ట బంధనం నూతన ధ్వజస్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమాన్ని వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య. మండల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ విచ్చేశారు. తదుపరి అన్న ప్రసాద కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో అర్చకులు రామాయణం శేషు, రాము, గోవింద్, అచ్యుత్, భక్తులు డాక్టర్ పులి గోపాలరెడ్డి, సతీమణి ప్రమీల రెడ్డి, పుల్లఖండం రమేష్ బాబు, పరుచూరి కుటుంబరావు, కన్నా నాయక్, అర్జున, లాయర్ హరి నాయక్, మల్లీ బాబు, లక్ష్మణ్ నాయక్, ఈశ్వర్ లింగం, శ్రీనివాస్ గుప్త, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, కనక శేఖరం గుప్త, వేణుగోపాల్ సత్యం భాస్కర్ కళావతి పుల్ల కాండం రాంబాబు, రమేష్ ,శ్రీనివాస్ ఎం, దుర్గాప్రసాద్, మల్లం నరేందర్. అమర్ చంద్, రాములు, తదితరులు స్వామివారి కృపకు పాత్రులైనారు.

ఘోర రోడ్డు ప్రమాదం అక్కడికక్కడ ఏడుగురు మృతి.!!

నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి చెక్కర ఫ్యాక్టరీ సమీపంలో డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డ్రైవర్ మినహా కారు లోని ప్రయాణికులంతా ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన డ్రైవర్ నంసింగ్ 42 ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారు శివంపేట మండలంలోని భీమ్లా తండా శాంతి 38 అమ్మ 12, సీతారాం తండా అనిత 35 హిందూ 15 శ్రావణి

12, తాళ్లపల్లి తండా శివారం 56 దుర్గి 45 మృతి చెందారు. సంఘటన స్థలానికి తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి శివంపేట ఎస్సై మైపాల్ రెడ్డి, సిఐ రామకృష్ణ, శివంపేట మండల పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ లు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతి చెందిన వారిని పోస్టు కు తరలించారు.

బడిలో ఉండాల్సిన బాల్యం ఎద్దుల బండ్ల లో!!

మదనపురం మండలంలో విచ్చలవిడిగా ఇసుక తరలింపు!! చోద్యం చూస్తున్న అధికార ఘనం!! ఇసుక వ్యాపారం లో బాల కార్మికులు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా పరిధిలోని మదనపురం మండలంలో విచ్చలవిడిగా ఎలాంటి అనుమతి లేకుండా ఎద్దుల బడ్ల పైన ప్రతినిత్యం వందల సంఖ్యలో వ్యాపారులు ఇసుకను తరలిస్తూ జీవనోపాధి పొందుతున్నారు,

ముఖ్యంగా బడిలో ఉండవలసిన బాల్యం పేదరికతో ఆర్థిక ఇబ్బందులతో తల్లిదండ్రుల కష్టాలను చూడలేక చదువుకోవాల్సిన విద్యార్థులు మదనపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి దగ్గర గల పెద్దవాగు, అగ్రహారం ఊక చెట్టు వాగు ముంచి మదనాపూర్ మండల పరిధిలోని తిరుమలాయపల్లి, కర్నే, దంతనూరు, అగ్రహారం (గోవింద హలీ) గ్రామాల లోని కొంతమంది ఈ ఇసుక వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి, ప్రతిరోజు ఇసుకను ఎద్దుల బండ్ల తో తరలిస్తూ ఒక్కొక్క బండికి 500 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారని ప్రతిరోజు 3 బండ్లు ఇసుక అమ్ముకుంటే 1500 రూపాయలు సంపాదిస్తున్నట్లు అందువల్లనే ఈ వ్యాపారానికి విద్యార్థులు కూడా మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది, మండలంలోని వివిధ గ్రామాల ప్రజల ద్వారా తెలుస్తుంది, సరళ సాగర్ ,రామన్ పాడు, శంకర సముద్రం ఒంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో ఉన్నాయి వీటి ద్వారా ఇసుక పుష్కలంగా ఈ ప్రాంతంలో ఇదే అదునుగా భావించి ప్రభుత్వం నుంచి ఇసుక తరలింపుకు ఎలాంటి అనుమతి తీసుకోకుండా ఎద్దుల బండ్ల పైన తమ సొంత అవసరాల కోసం తీసుకుపోతున్నట్లు వ్యాపారస్తులు పోలీసులకు చెప్పుతున్నట్లు తెలుస్తుంది, వాస్తవానికి గ్రామాలలో ఇండ్ల నిర్మాణానికి గ్రామపంచాయతీ అధికారులు అనుమతి ఇచ్చినప్పటికీ ఇంటి నిర్మాణానికి ఇసుక ఎక్కడి నుంచి వస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ప్రతి గ్రామంలో ఇండ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వడం ఇసుక విరివిగా

లభించడం ఈ ప్రాంతంలో జరుగుతుంది, ముఖ్యంగా ఇసుక

తరలింపులో చదువుకోవాల్సిన విద్యార్థులు జీవనోపాధి కోసం ఎద్దుల బడ్లను పెట్టుకొని డబ్బులు సంపాదిస్తున్నట్టు ఈ ప్రాంతంలోని ప్రజలంటున్నారు, బాల కార్మిక వ్యవస్థ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలను రూపొందించిన ప్రయోజనం లేకపోతుంది, పాఠశాలలో పాఠాలు నేర్చుకోవాల్సిన విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బంది ఉండి ఈ వ్యాపారాలకు ఓడి కడుతున్నట్టు తెలుస్తుంది, ప్రతి సంవత్సరం జూన్ 12న ప్రపంచ బాల కార్మిక దినోత్సవం మొక్కుబడిగా నిర్వహించుకోవడం తప్ప బాల కార్మికుల నిర్మూల కోసం ప్రభుత్వాలు కఠినమైన నిర్ణయాలు తీసుకోకపోవడంలో విఫలమైనట్లు ఆరోపణలు వస్తున్నాయి, పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి ప్రభుత్వం నీతి మాటలు కానీ పిల్లలు కార్మికులుగా తయారవుతున్నారు బాల కార్మిక వ్యవస్థ శతాబ్దాల తరబడి మగ్గుతుంది, బాల కార్మికులు రోజురోజుకు బందీలుగా మారుతున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి, ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత పోలీసు అధికారులు రెవెన్యూ అధికారులు స్పందించి ఇసుక బండ్లను తరలిస్తున్న విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని అక్రమంగా తరలిపోతున్న ఇసుకను అడ్డుకోవాలని మండలం లోని వివిధ గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

సహకార సంఘాలలో పట్టాలు లేని రైతులందరికీ రుణమాఫీ చేయాలనీ తుమ్మలకు వినతి పత్రం అందించిన సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి

బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గతంలో ఏజెన్సీ ప్రాంతంలో మాన్యువల్ పాహానీలతో రుణాలు పొందిన గిరిజన గిరిజనేతర రైతులందరికీ రుణమాఫీ చేయాలనీ బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు.అలాగే ఈ ప్రాంతంలో ఉండబడే రైతులకు పట్టాలు లేక రెన్యూవల్ చేసుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. దానిపై వారు సానుకూలంగా స్పందించి వెంటనే సీఎం దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పట్టా పాస్ పుస్తకాలు లేని రైతుల ఇతర కారుణలతో రుణమాఫీ కానీ రైతుల డేటాను తమకు సమర్పించాలని కోరారు. రుణమాఫీ కి సంబంధించి మొదటి ప్రాధాన్యత సంఘాలకే ఇస్తామని దాంతో సంఘాల బలోపేతం అవ్వడానికి అవకాశం

ఉంటుందని హామీ ఇచ్చారు. బయ్యారం సంఘా పరిధిలో భూమి ఉండి పట్టాలు లేని రైతులు దాదాపు 700 నుండి 1000 మంది రైతులు రుణాలు పొందారు. వీరికి పట్టా పాస్ పుస్తకాలు లేవు కాబట్టి వీరందరి డేటాను సేకరించడానికి స్థానిక రైతులు సహకరించాలని సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి కోరారు.అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఉండే సొసైటీ చైర్మన్లు,సీఈఓ లకు సంఘంలో మాన్యువల్ పహాణి లతో రుణాలు పొంది పట్టా పాస్ పుస్తకాలు లేని రైతుల డేటాను తయారు చేసుకొని రెడీగా ఉండాలని కోరారు. అలాగే ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.వినతి పత్రం అందించిన వారిలో డిసిసిబి డైరెక్టర్ బేతంపూడి చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం,కొమ్మనపెల్లి సొసైటీ చైర్మన్ ధనియాల హనుమంతరావు,రఘునాథపల్లి సొసైటీ చైర్మన్ రఘురామ్,వెంకటాపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు తదితరులు ఉన్నారు.

రవి కిరణాలకు ముందే.. పల్లెలకు మద్యం

ప్రత్యేక వాహనాల్లో సరఫరా. కోటర్ 40 ఫుల్లుకు 120 అదనం. షాపుల్లో డిస్పే దిక్కే లేదు. బెల్టు షాపులదే హవా. చెప్పిందే రేటు.. ఇచ్చిందే మందు అధి"కారు"లు మామూలే..!

బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో బెల్ట్ షాపులు జోరుగా కొనసాగుతున్నాయి. ఒక్కటి కాదు రెండు కాదు ఏకంగా 100 బెల్టు షాపులు రాత్రింపగళ్లు అమ్మకాలను కొనసాగిస్తున్నాయి.మండల కేంద్రంలో ఓ వైపు వైన్ షాపులు సిండికేట్ తో అమ్మకాలు కొనసాగిస్తుంటే బెల్టు షాపులు అమ్మకాలతో మద్యం ప్రియుల ఒళ్లు ఇళ్లు గుల్లచేస్తున్నారు.

బెల్టుషాపుల జోరు

మండల వ్యాప్తంగా దాదాపుగా 100 బెల్టుషాపుల వరకు జోరుగా మద్యం అమ్ముతూ మందుబాబుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నాయి. అయితే ఈ బెల్టుషాపుల అమ్మకాలను అదునుగా చేసుకొని, మద్యం ప్రియులను ఆసరాగా చేసుకుని వైన్ షాపుల యజమానులు ఎమ్మార్పీ ధర కంటే 20 రూపాయలు అదనంగా పెంచి ప్రభుత్వం అమలు చేసిన ధరలను తుంగలో తొక్కి అమ్మకాలను కొనసాగిస్తున్నారు.రేట్ల పట్టికకు దిక్కేలేదు.దింతో బెల్టుషాపులుతమ ఇష్ట రీతిన ఏమార్పిపై 40 నుంచి 50 రూపాయలకు పైగానే వసూలు చేస్తు మద్యం ప్రియులనుంచి దంకుంటున్నారు. ఎప్పుడు తలుపు తడితే అప్పుడు మద్యం విక్రహిస్తూ ఇరవై నాలుగు గంటలు బెల్టుషాపులు తమ ఆక్రమ దందా కొనసాగిస్తూన్నాయి.

రవి కిరణాలకు ముందే.. పల్లెలకు మద్యం.

పొద్దు పొడవక ముందే.. కోడి కొయ్యకముందే.. పల్లెల్లో మద్యం బాటిల్ల వాహనాలు దర్శనమిస్తున్నాయి. పాలమ్మినట్లు మందు బాటిల్లు అమ్ముతున్నారు.టీ తాగే వేళలో మద్యం గొంతు తడుపుతుంది. మద్యం మంటలు దహించి వేస్తున్నాయి. మందుబాబుల కుటుంబాల్లో ఆడపడుచుల ఆవేదన వర్ణనాతీతం. బెల్ట్ షాపులు నిర్వహణను అరికట్టాల్సిన అధికారులు అవేవీ పట్టనట్లు చోద్యం చూస్తున్నారు.యువత మత్తులో జోగి ఒళ్ళు ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. ఒకని సంపాదన సంతోషం వందల కుటుంబాల్లో తీరని ఆవేదనను మిగిలిస్తున్నాయి.

కిరాణా షాపులు, చికెన్ సెంటర్లే అడ్డా...

మద్యం అమ్మకాలకు ముఖ్యంగా కిరాణ షాపులు, చికెన్ సెంటర్లే అడ్డగా మారాయి. గ్రామాల్లో కొన్నిచోట్ల ఇళ్లలోనే మద్యం అమ్ముతుండగా.. మరికొన్ని చోట్ల కిరాణ షాపులు, చికెన్ సెంటర్ల చాటున మద్యం అమ్మకాలు చేపడుతున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా బహిరంగంగానే విక్రయాలు సాగుతున్నాయి.తెల్లవారుజాము నుంచే షాపుల్లో మద్యం లభిస్తుందంటే ఏ మేరకు బెల్ట్?షాపులు నడుస్తున్నాయనేది అర్థం చేసుకోవచ్చు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మద్యం పుష్కలంగా లభిస్తున్నా వాటివైపు కన్నెత్తి చూసి పట్టించుకునే వారే లేకుండా పోయారు.

పట్టించుకోని అధికారులు...

అక్రమ బెల్ట్ షాపుల దందా యథేచ్ఛగా నడుస్తున్నా పట్టించుకోవాల్సిన అధికారులు పట్టనట్టు వ్యహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్ట్?షాపుల వల్ల మద్యం

అమ్మకాలు పెరుగుతున్నాయని ఎక్సైజ్?శాఖ పరోక్షంగా ప్రోత్సహిస్తుండడం, ఓ శాఖకు చెందిన అధికారులకు మామూళ్లు అందుతున్నాయనే కారణంతో బెల్ట్?షాపుల విషయంలో ఈ రెండు శాఖలు మిన్నుకుండిపోతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు వైన్స్?షాపులకు బెల్ట్?షాపులే ప్రధాన ఆదాయ వనరులుగా మారడంతో వారు సైతం బెల్ట్?షాపులను ప్రోత్సహిస్తున్నారని సమాచారం.

ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు మనోధర్యం తెలిపిన సంఘ సేవకులు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా!!

నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి చక్కర ఫ్యాక్టరీ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన విషయం స్థానికులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికితీసుకువెళ్లారు. తక్షణమే తండాలలోకి బయలు దేరి మృతి చెందిన కుటుంబాలను శివంపేట మండల సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పరామర్శించి మృతి చెందిన కుటుంబాలకు మనోధైర్యం తెలిపారు. అనంతరం మాజీజడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ మృతిచెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు 25000 ఆర్థిక సాయం

శివంపేట్ తాజా మాజీ జెడ్పిటిసి బాబా మహేష్ గుప్తా

నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట మండలంలోని ఉసిరికపల్లి వద్ద జరిగిన రోడ్ ఆక్సిడెంట్ లో రత్నపూర్, ఉసిరికపల్లికి చెందిన గిరిజన సోదరులు మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘసేవకులు శివంపేట్ మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా గారు వెంటనే మృతుల కుటుంబాలను పరామర్శించి వారిని ఓదార్చడం జరిగింది వారి కుటుంబాలకు అని విధాలా ఆదుకుంటానని మనో దర్యం తెలుపుతూ తక్షణ సహాయం క్రింద తన స్వంత నిధులనుండి 25000 (ఇరువై ఐదు వేలు) అందచేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ గ్రంధాలయం చెర్మన్ చంద్రగౌడ్, తెరాస పార్టీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్ పాల్గొన్నారు

చికిత్స పొందుతూ మహిళ కానిస్టేబుల్ కన్నుమూత

నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ జోరుక ధరణి(24) హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది ఎస్సై ప్రశాంత్ బాబు కథనం ప్రకారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం పెంబర్తికి చెందిన జోరుత రాజేశ్వరి కుమారస్వామి దంపతులకు ధరణి నల్లబెల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ పోలీస్ క్వార్టర్స్ లో ఉంటుంది తన ద్విచక్ర వాహనం కోసం తీసుకొచ్చిన పెట్రోల్ ను గదిలో ఉంచింది ఈనెల 13న పెట్రోల్ బాటిల్ లీకేజీ కావడంతో గదిలో మంటలు వ్యాపించి ధరణికి అంటుకోగా బయటకు వచ్చింది ఈ విషయం సహా మహిళా కానిస్టేబుల్ స్వర్ణకు చెప్పింది అప్రమత్తమైన స్వర్ణ పోలీస్ ఉన్నతాధికారులు సమాచారం అందిస్తూ కాలిన గాయాలతో ఉన్న ధరణిని పెట్రోకార్ లో ఎంజీఎం కు తరలించింది వైద్యులు సూచన మేరకు హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది ధరణి మృతితో స్వగ్రామం పెంబర్తిలో విషాదఛాయలు అనుకున్నాను మృతురాలు సోదరుడు వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు కాగా 2020 బ్యాచ్ కి చెందిన ధరణి పరకాల పోలీసులలో మొదటి పోస్టింగ్ పొందారు అనంతరం 2022 సెప్టెంబర్ బదిలీపై నల్లబెల్లి పోలీస్ స్టేషన్ కు వచ్చారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుక గా డీఏ పెంపు?

హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోడీ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పనుంది, డియర్ నెస్ అలవెన్స్,మూడు శాతం పెంపునకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపినట్లు తెలుస్తుంది, కాగా కేంద్రం దీపావళి పండుగ కానుక ఇచ్చేందుకు సిద్ధమవు తోందని సమాచారం. దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది, ఈమేరకు త్వరలోనే ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఇందుకు సంబంధించి అంశాలపై కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు జాతీయ మీడియాలో కథనాలు సైతం వస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపునకు సంబంధిం చి చర్చించారని, క్యాబినెట్ ఇందుకు ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. ఈరోజు సాయంత్రం లోగా ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకుం టున్న ఈ నిర్ణయంతో లక్షల మందికి పైగా ఉద్యోగులకు పెన్షన్ దారులకు లబ్ధి చేకూరనుంది.

పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

ఎబివిపి వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్

నర్సంపేట(గౌతమ్ న్యూస్): పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎబివిపి వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రూ. 7500 కోట్లను బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. అలాగే విద్యా సంస్థలకు ఫీజు రీయింబర్స్మెంట్ సమయానికి విడుదల చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడలన్నారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్ షిప్స్ వలన విద్యార్థులు పై చదువులకు దూరం అవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయకుండా విద్యార్థుల ఉసురు తీసిన ఘనత గత ప్రభుత్వానిదేనని మండి పడ్డారు. కొత్త ప్రభుత్వం వస్తె ఇకనైనా విద్యార్థులకు న్యాయం జరుగుతుంది అని ఓటు వేస్తే ఇప్పటివరకు ఒక్క రూపాయి విద్యార్థుల ఖాతాల్లో వేసిన పాపాన పోలేదు అని మండి పడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలనీ కోరారు. లేదంటే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

జ్యోతిబాపూలే కు ఘనంగా పుష్పాభిషేకం

నర్సంపేట(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన ప్రక్రియను ప్రారంభించాలని జీవో నెంబర్ 18ని విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా నర్సంపేట పట్టణంలో నీ జ్యోతిబాపూలే ప్రాంగణము వద్ద వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ , నర్సంపేట నియోజకవర్గ ఇంఛార్జీ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాభిషేకం చేశారు. అనంతరం డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మేము అధికారంలోకి వస్తే సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దీంతో తెలంగాణలో బీసీలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ అన్నారు. దానికి అనుగుణంగానే జీవో నెంబర్ 26 ను తీసుకొచ్చి సమగ్ర కులగణన చేపట్టడానికి 150 కోట్ల బడ్జెట్ ను విడుదల చేసి తొమ్మిది నెలలు గడుస్తున్న కులగణన పట్ల ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ మిలియన్ మార్చ్ కు పిలుపునిచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో చర్చలు జరిపించి అతి త్వరలో సమగ్ర కులగణన చేపడతామని హామీ ఇచ్చి , మాట ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రి కుల గణనకు అనుగుణంగా జీవో నెంబర్ 18ని విడుదల చేస్తూ కమిటీని ఏర్పాటు చేయడంతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు నర్సంపేట పట్టణంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పూలు పూలమాలు వేసి ఘనంగా పుష్పాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నందగిరి రజనీకాంత్, గాదెగొని బిక్షపతి గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, గట్టు ఆనంద్ కుమార్, పట్టణ కార్యదర్శి ఓడపల్లి రమేష్, మండల నాయకులు కందికొండ కుమార్, షేర్ల శ్రీనివాస్, బండి కొమురయ్య, గంధ్రాతి శ్రీనివాస్, సామల సత్యం, దీకొండ హేమసుందర్, శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేత సజ్జలకు మంగళగిరి పోలీసులు నోటీసులు

అమరావతి,: వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డికి మంగళగిరికి రూరల్ పోలీసులు నోటీసులు జారీ చేసారు. టీడీపీ కేంద్ర కార్యాలయం పై దాడి కేసులో విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. గురువారం ఉదయం 10.30 గంటలకు విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 2021 అక్టోబర్ 19న వైసీపీకి చెందిన కొందరూ టీడీపీ మంగళగిరి కేంద్ర కార్యాలయం పై దాడులకు పాల్పడ్డారు. దీనిపై కేసు నమోదు కావడంతో ఇప్పటికే పలువురు వైసీపీ విచారిస్తున్నారు పోలీసులు. ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం కూడా ఉందని గుర్తించిన పోలీసులు ఆయన విదేశాలకు వెళ్లకుండా ఇప్పట్టి లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. పార్టీ కార్యాలయం పై దాడి కేసులో వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, తలశిల రఘురాంలను ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ కి పిలిపించి విచారణ చేపట్టారు. కేసు కొలిక్కి వస్తున్న నేపథ్యంలో దాడి ఘటనలో ప్రమేయం ఉన్న నాయకులను విచారించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ తరుణంలోనే తాజాగా సజ్జలకు నోటీసులు పంపించారు.

'మహా'త్యాగం కాంగ్రెస్‌కు సాధ్యమా?

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా దేశ ఎన్నికల ముఖచిత్రాన్నే సమూలంగా మార్చివేసిన భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నిక కోసం ఎప్పుడో సన్నద్ధమైపోయింది. హరియాణా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు 48 గంటల ముందు ప్రచారానికి తెర పడ్డప్పుడు, ప్రధాని నరేంద్ర మోదీ మహారాష్ట్రలో పర్యటిస్తూ రాజకీయ ప్రసంగం చేయడం ఇందుకు నిదర్శనం. మహారాష్ట్ర ఎన్నికల కోసం కాంగ్రెస్‌లో ఇప్పుడిప్పుడే కద లిక ప్రారంభమయ్యింది. కాంగ్రెస్ సన్నద్ధతపై ఆ పార్టీ విజయమొక్కటే ఆధారపడి లేదు. బీజేపీకి, దాని నేతృత్వంలోని ఎన్డీఏకు సవాల్ విసురుతున్న 'ఇండియా' విపక్ష కూటమి బలం పుంజుకోవడం కూడా కాంగ్రెస్ మంచి చెడుల పైనే ఆధారపడి ఉంది. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రవర్తన మీద! మహారాష్ట్ర, రెండు కూటములకూ ఎంతో కీలకమైన రాష్ట్రం. ప్రతి కూటమిలోనూ కనీసం మూడేసి ముఖ్య మైన భాగస్వామ్య పక్షాలున్నాయి. బీజేపీతో శివసేన (షిండే), ఎన్సీపీ (అజిత్ పవార్)లు జట్టుకట్టి ఏర్పడ్డ 'మహాయుతి' కూటమి ఎన్డీఏ శిబిరంలో ఉంది. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న శివసేన (ఉద్ధవ్ థాక్రే), ఎన్సీపీ (శరద్ పవార్)ల 'మహా వికాస్ ఆఘాడి' (ఎమ్‌వీఏ) ఇండియా శిబిరంలో ఉంది. 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్ర సంక్లిష్ట రాజకీయాల్లో కూటమి విజయాలన్నవి భాగస్వామ్య పక్షాల మధ్య పొత్తుల సాఫల్యతను బట్టి ఉంటాయి. 2019 ఎన్నికల తర్వాత ఎన్నో రాజకీయ పరిణా మాలు వేగంగా మారుతూ వచ్చాయి. కలిసి ఎన్నికల్లో పోరిన బీజేపీ- శివసేన పార్టీలు గెలిచి కూడా సర్కారు ఏర్పరిచే సఖ్యత కుదరక విడిపోయాయి. ఎన్సీపీ-కాంగ్రెస్ జోడీతో చేతులు కలిపి శివసేన 'ఎమ్‌వీఏ' కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కొత్త పొత్తులతో ఏర్పడ్డ ఎమ్‌వీఏ ప్రభుత్వం కొంత కాలానికే కుప్ప కూలింది. రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ 'చొరవ' తీసుకొని, శివసేన చీలికవర్గం (తమదే అసలు శివసేన అంటారు) నేత ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రిగా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కొంత కాలం తర్వాత, ఎన్సీపీ నుంచి చీలి వచ్చిన (వీరిది అదే రాగం) అజిత్ పవార్‌ను ఉపముఖ్యమంత్రిని చేసి, ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. ఈ చీలికలు మహా రాష్ట్ర ప్రజలకు నచ్చినట్టు లేదు, అందుకే 2024 లోక్‌సభ ఎన్నికల్లో పాలక కూటమికి చుక్కెదురైంది. 48 లోక్‌సభ స్థానాలకుగాను మహాయుతికి 17 స్థానాలు దక్కితే, ఎమ్‌వీఏ 30 స్థానాల్లో నెగ్గి సత్తా చాటింది. ఇదివరకటిలా కాకుండా, రాహుల్‌గాంధీ రాజకీయంగా కొంత రాటుదేలుతున్నాడనే భావన ప్రజాక్షేత్రంలో వ్యక్తమౌతోంది. పొత్తుల్లో కొన్ని సార్లే కాంగ్రెస్ లాభపడ్డా, ఆ సానుకూల వాతావరణం వల్ల మిత్రులకు మేలు కలిగిన సందర్భాలే ఎక్కువ. 2004 తర్వాత మళ్లీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో అది కొట్టొచ్చినట్టు కనిపించింది. పొత్తుల్లో పట్టువిడుపులు లేకుండా కాంగ్రెస్ మొండికేసిన చోట, వారి వల్ల మిత్రులు నష్టపోయిన సందర్భాలూ ఉన్నాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పట్టు బట్టి ఎక్కువ సీట్లు తీసుకొని, తక్కువ స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ కారణంగానే, ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కోల్పోయారనే భావన అత్య ధికుల్లో ఉంది. 243 స్థానాల్లో మ్యాజిక్ నంబర్ 122 అయితే 'మహా ఘట్ బందన్' 110 వద్ద ఆగిపోయింది. ప్రభుత్వ ఏర్పాటుకు 12 సీట్లు తగ్గాయి. 70 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ 19 చోట్ల మాత్రమే నెగ్గింది. ఏ మాత్రం తేడా వచ్చినా ఇటీవల ముగిసిన జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో ఒమర్ ఫరూక్ పరిస్థితి అట్లానే ఉండేది! 90 సీట్లకు, పొత్తుల్లో 51 చోట్ల పోటీ చేసి నేషనల్ కాన్ఫరెన్స్ 42 చోట్ల నెగ్గితే, 32 స్థానాలు తీసుకొని (మరో 5 చోట్ల స్నేహపూర్వక పోటీలో ఉండి) 6 చోట్ల మాత్రమే కాంగ్రెస్ నెగ్గింది. హరియాణాలో, 'ఇండియా' కూటమి పక్షమైన ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)కి పొత్తుల్లో పది స్థానాలు (90లో) ఇవ్వడానికి వెనుకాడిన కాంగ్రెస్, వారు దాదాపు అంతటా పోటీ చేయడానికి పురిగొల్పింది. సమాన ఓటు వాటా (సుమారు 40 శాతం) పొందిన బీజేపీ, కాంగ్రెస్ మధ్య సీట్ల తేడా 11 మాత్రమే! కానీ, ఆప్‌కు సుమారు 2 శాతం ఓటు వాటా లభించింది. క్షేత్రంలోని వాస్తవిక బలం తెలుసుకొని, పొత్తుల్లో కొంచెం తగ్గితే వచ్చే నష్టమేంటి? ఈ సంస్కృతి కాంగ్రెస్ మరచిపోతోంది. ఇటువంటి పరిస్థితే లోగడ తలెత్తినపుడు... సోనియాగాంధీ నేతృత్వంలోనే కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వెనుకంజకు సిద్ధపడింది. 'బీజేపీని, దాని నేతృత్వపు ఎన్డీఏను గద్దె దించడానికి ప్రతి యుద్ధం ప్రకటించాలి. ప్రతి పోరూ సాగించాలి. ఏ త్యాగానికైనా సిద్ధ పడాలి' అని బెంగళూర్ (2001)లో జరిగిన ప్లీనరీలో నిర్ణ యించారు. ఆ మేరకు రాజకీయ తీర్మానం ఆమోదించారు. 2002 మౌంట్ అబూలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య మంత్రుల కాంక్లేవ్‌లో, ఈ పంథాకు సోనియాగాంధీ మరింత స్పష్టత ఇచ్చారు. 'ఛాందసవాదుల్ని గద్దె దించ డానికి లౌకిక శక్తుల్ని ఏకం

చేయాలి... మన లక్ష్యం సొంతంగా ప్రభుత్వం ఏర్పరచడమే, కానీ, అవసరమైతే సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకూ మనం సంసిద్ధంగా ఉండాలి' అని ఆమె ఉద్బోధించారు. నేను స్వయంగా విని, రిపోర్ట్ చేసిన, 1997 కలకత్తా ప్లీనరీలో సీతారాం కేసరి అధ్యక్షోపన్యాసం... 'ఇది సంకీర్ణాల శకం అనుకోన వసరం లేదు. కాంగ్రెసే ఓ విజయవంతమైన సంకీర్ణం. మనకు ఏ పార్టీలతో పనిలేదు. సొంతంగా సర్కారు ఏర్ప రిచే సత్తా మనకుంది...' అన్న ఆలోచనాసరళి దిశనే సోనియాగాంధీ పూర్తిగా మార్చేశారు. దీనికి, 1999 ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ కొత్త పాఠాలు నేర్చు కోవడమే కారణం. వివిధ రాజకీయ పార్టీల్లో నెలకొన్న 'కాంగ్రెస్ వ్యతిరేక ధోరణి' తారస్థాయికి చేరి, అప్పుడు తేలిగ్గా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగింది. 'పొత్తు లతో మాత్రమే కాంగ్రెస్ గెలువగలదు...' అని ప్రణబ్ ముఖర్జీ నేతృత్వంలోని కమిటీ 2003 డిసెంబరులో ఇచ్చిన నివేదికతో సోనియా ఈ దిశలో మరింత క్రియా శీలమయ్యారు. 2004 ఎన్నికల్లో దాన్ని పక్కాగా అమలు పరచి, ఎన్నికలు గెలిచి, కాంగ్రెస్ నేతృత్వంలో విజయవంతంగా 'ఐక్య ప్రగతిశీల కూటమి' (యూపీఏ) ప్రభు త్వాన్ని ఏర్పాటు చేశారు. 'త్యాగాలు' అనే మాట ఊరకే రాలేదు. రాజీవ్‌గాంధీ హత్యలో డీఎమ్‌కేకు భాగముందని కాంగ్రెస్ స్వయంగా విమర్శించినా... తమిళనాడులో ఆ పార్టీతోనే పొత్తుపెట్టుకున్నారామె. ఆమె జాతీయతనే ప్రశ్నించి కాంగ్రెస్‌ను చీల్చిన శరద్‌పవార్ నేతృత్వపు ఎన్సీపీతో మహారాష్ట్రలో ఆమె పొత్తులకు సిద్ధమయ్యారు. సఖ్యతకు తలుపులు తెరచిన కమ్యూనిస్టులతో జతకట్టి యూపీఏను విజయతీరాలకు చేర్చారు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్‌లో ఉద్యమపార్టీ టీఆర్ఎస్‌తో చేతులు కలిపి గెలి చారు. ఈ పంథాయే ఇప్పుడు కాంగ్రెస్‌కు శరణ్యం. 2029 ఎన్నికల్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే రాజకీయ పునరేకీకరణలకు కాంగ్రెస్ వ్యూహరచన చేయొచ్చు. బీజేపీతో ముఖాముఖి తలపడే రాజస్థాన్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హరియాణా, హిమా చల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు సరేసరి! మహారాష్ట్ర, బిహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్,పంజాబ్, జార?ండ్, కేరళ వంటి రాష్ట్రాల్లో మరింత వ్యూహాత్మకంగా కాంగ్రెస్ కూటములను బలోపేతం చేసుకోవచ్చు. ఇతర 'ఇండియా' పక్షాలు లేని ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, ఒడిషా వంటి రాష్ట్రాల్లో కొత్త మిత్రుల్ని వెతుక్కోవచ్చు. అయితే వారే పేర్కొన్నట్టు 'త్యాగాల'కు సిద్ధమైతే తప్ప పొత్తు ధర్మం పొద్దు పొడ వదు, రాజకీయ ఫలం సిద్ధించదు!

బలహీనులకు అణ్వస్త్రాలే బలమా

పశ్చిమాసియా ప్రస్తుత పరిణామాల సందర్భంలో బలహీనమైన దేశాలకు అణ్వస్త్రాలే బలమా అన్న ప్రశ్న ఉదయిస్తోంది. చైనా నుంచి అణ్వస్త్ర ప్రమాదం లేనట్లయితే భారతదేశం ఆత్మరక్షణ కోసం అణ్వస్త్రాలు తయారు చేసుకునేదా? భారత్ నుంచి అదే ప్రమాదం లేనట్లయితే పాకిస్తాన్ తన అస్త్రాలు ఉత్పత్తి చేసుకునేదా? అమెరికా, రష్యాల అణు ప్రమాదం లేని పక్షంలో చైనా గానీ, అమెరికా ప్రమాదం లేని స్థితిలో సోవియెట్ యూనియన్ గానీ అణ్వాయుధాలు చేసేవా? వియత్నాం వద్ద అణ్వాయుధ శక్తి ఉండి ఉంటే, మొదట ఫ్రాన్స్, తర్వాత అమెరికా ఆ చిన్న దేశాన్ని ఏళ్ళ తరబడి ధ్వంసం చేసేందుకు సాహసించేవా? సూటిగా అడగాలంటే, పాలస్తీనాకు అణ్వస్త్ర శక్తి ఉండినట్లయితే ఇజ్రాయెల్ ఈ తరహా యుద్ధానికి పాల్పడి ఉండేదా? బలహీనమైన దేశాలకు బలవంతుల నుంచి ఆత్మరక్షణకు అంతిమంగా అణ్వస్త్రాలే శరణ్య మవుతాయా అన్నది ఆలోచించదగ్గ ప్రశ్న. మరీ ముఖ్యంగా తక్కిన ప్రపంచం, ఐక్యరాజ్య సమితి వంటి సంస్థలు ప్రేక్షక పాత్ర వహిస్తు న్నప్పుడు. బలహీనమైన దేశాలకు అణ్వస్త్రాలే బలమా, రక్షణా అని పశ్చిమాసియా ప్రస్తుత పరిణామాల సందర్భంలో చర్చించటానికి ముందు... ఇపుడు ఇండియా, పాకిస్తాన్, చైనా, రష్యాలు తమ అణ్వస్త్రాలను కవచంగా మార్చుకుని ఎంత భద్రతను అనుభవిస్తున్నాయో గమనించాలి. సూటిగా అడగాలంటే, పాలస్తీనాకు అణ్వస్త్ర శక్తి ఉండినట్లయితే ఇజ్రాయెల్ వంటి శక్తిమంతమైన దేశం గాజాలో గానీ, వెస్ట్ బ్యాంక్‌లో గానీ, తాజాగా లెబనాన్‌లో గానీ ఈ తరహా యుద్ధానికి పాల్పడి ఉండేదా? ఇరాన్ నాయకత్వాన్ని హతమార్చి మొత్తం పశ్చిమాసియా స్థితి గతులనే మార్చి వేయగలమనే ఇటీవలి హెచ్చరికలను ఒకవేళ ఇరాన్ ఇప్పటికే అణ్వాయుధాలు తయారు చేసుకుని ఉండినట్లయితే జారీ చేయగలిగేదా? ఈ ప్రశ్నలన్నింటి ఉద్దేశం ప్రపంచం అంతా అణ్వస్త్రాల మయం అయిపోవాలని సూచించటం కాదు. అవెంత వినాశనకరమైనవో అమెరికన్ల హిరోషిమా, నాగసాకి ప్రయోగాల అనుభవం తర్వాత ఎవరికీ చెప్పనక్కర లేదు. ఉద్దేశపూర్వకంగా కాకున్నా ప్రమాదవ శాత్తునో, ఏదైనా యాంత్రికపరమైన పొరపాటు వల్లనో ఏ అగ్రరాజ్య శిబిరం వైపు నుంచో అణు ప్రయోగం జరిగి మరుక్షణం ఎదుటి శిబిరం కూడా వాటిని ప్రయోగించటం జరిగితే పరిస్థితి ఏమిటని? అసలు అణ్వస్త్రాలు అన్నవే మొత్తం మానవాళికి ఒక భయంకర స్థితి అనటంలో ఎటువంటి సందేహాలు లేవు. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి, అణ్వస్త్ర దేశాల వద్ద గల అణ్వాయుధాల పరిమితికి, కొత్తగా అణు పరీక్షలపై నియంత్రణకు, రోదసీలో అస్త్రాల మోహరింపుపై నిషేధానికి అనేక ఒప్పందాలు జరిగాయి. కానీ వాటన్నింటి ఉల్లంఘనలు జరుగు తున్నాయన్నది గమనించవలసిన విషయం. పాలస్తీనా వంటి ఒక అతి చిన్న దేశం వద్ద, ఇరాన్ వంటి ఒక మధ్యమ స్థాయి దేశం వద్ద అణ్వస్త్ర శక్తి ఉండి ఉంటే, పాలస్తీనా సమస్య 1948లోనే పరిష్కారమయ్యేదని కాదనగలమా? అందుకు ఇజ్రాయెల్‌తో పాటు అమెరికన్ శిబిరం అంగీకరించేవని చెప్పలేమా? ఈ పరిణామాల మధ్య మరొకవైపు ఏమవుతున్నదో గమనించండి. ఇరాన్ వద్ద అణ్వస్త్రాల ఉత్పత్తికి తగిన సామర్థ్యంతోపాటు, అవస రమైన సామగ్రి అంతా ఉన్నది. కానీ అణ్వస్త్రాలు ఇస్లాంకు విరుద్ధమైన వని అంటూ వాటి తయారీని ఇరాన్ అధిపతి ఆలీ ఖమేనీ బహిరంగంగా నిషేధించారు. శాంతియుత వినియోగానికి మాత్రమేనని చెబుతూ వారు ఆ శక్తిని అభివృద్ధి పరుస్తున్నారు. దానిని కూడా సహించని అమెరికా ఇరాన్‌పై అనేక ఆంక్షలు విధించింది. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అనేక తనిఖీలు జరిపింది. నెతన్యాహూ గత వారం ఒక రికార్డెడ్ వీడియో విడుదల చేశారు. అందులో రెండు గమనార్హమైన హెచ్చరికలున్నాయి. హమాస్, హిజ్బుల్లా తరహాలో ఇరాన్ నాయకత్వాన్ని కూడా అంతం చేసి ఇరాన్ ప్రజలను విముక్తం చేయగలమన్నది ఒకటి. మొత్తం పశ్చిమాసియాలో ఏ ప్రాంతం కూడా తమ శక్తికి అతీతమైనది కాదని, తాము క్రమంగా మొత్తంగానే ఆ ప్రాంతపు రూపును, స్థితిగతులను మార్చివేయనున్నామనేది రెండోది. దీనంతటి మధ్య మరొక గమనించదగ్గ ఘటన చోటు చేసుకుంది. ఇరాన్‌లోని సెమ్నాన్ ప్రాంతంలో కొద్ది రోజుల క్రితం 4.4 మాగ్ని ట్యూడ్‌తో భూకంపం సంభవించింది. దాని ప్రభావంతో ఆ ప్రాంతంలోని అరదాన్ పట్టణంతో పాటు టెహరాన్ నగరంలోని ఒక భాగంలో కూడా ప్రకంపనలు వచ్చాయి. ఇంతకూ అది నిజంగా భూకంపమా లేక భూగర్భ అణ్వస్త్ర ప్రయోగ ఫలితమా అన్న చర్చలు బయటి ప్రపంచంలో సాగుతున్నాయి. పాశ్చాత్య నిఘా సంస్థలు కూడా ఇంతవరకు నిర్ధారణగా ఏమీ చెప్పలేదు. సెమ్నాన్ ప్రాంతానికి సమీపంలోనే ఇరాన్ అణుశక్తి పరీక్షల ప్రధాన కేంద్రాలైన నాతాంజ్, ఫోర్డోవ్‌లు ఉండటం గమనించదగ్గది. ఒకవేళ రహస్యంగా అణ్వస్త్ర పరీక్షలు జరిగి ఉంటే భూప్రకంపనలు రావటం సహజం. భారత ప్రభుత్వం రాజ స్థాన్ ఎడారిలోని పొఖారణ్ వద్ద పరీక్షలు నిర్వహించినప్పుడు ఇదే జరిగింది.ఒకవేళ ఇరాన్ పరీక్షలు నిజమనుకుంటే, దేశాధిపతి తన నిషేధాన్ని సడలించి ఉంటారా అన్నది ఒక ప్రశ్న. ఇజ్రాయెల్ హెచ్చరి కలతో నాయకుల ప్రాణాలు, దేశ రక్షణ ప్రమాదంలో పడినపుడు, బయటకు చెప్పకుండా ఎందుకు సడలించరాదన్నది మరొక ప్రశ్న. మరొకవైపు, పోయిన ఆగస్టు చివరలో ఖమేనీ తమ ప్రధానికి ఒక ఆదేశాన్ని బహిరంగంగా ఇచ్చారు. ఒకవేళ తాము అణ్వస్త్రాలు ఉత్పత్తి చేయరాదంటే తమకు ఎటువంటి రక్షణలు కల్పించగలరో, పశ్చిమా సియాలోని వివిధ పరిస్థితుల గురించి ఏమి హామీలివ్వగలరో బైడెన్‌తో చర్చించాలని! అటువంటి చర్చలు ఇంతవరకేమీ జరగలేదు గానీ ఈ లోపల యుద్ధ రీత్యా అనేక పరిణామాలు చోటు చేసుకుంటూ పరిస్థితి దాదాపు చేయి దాటింది. వచ్చే నెల అమెరికా ఎన్నికలు న్నాయి. ఈ దశలో ఇక అటువంటి చర్చలకు అవకాశం లేదు. ఎన్ని కలు ముగిసి కొత్త ప్రభుత్వం ఏర్పడే సరికి ఇక్కడ గాజా, లెబనాన్, ఇరాన్‌లలో ఏమైన జరగవచ్చు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుని ఇరాన్ నాయకత్వం తమ అణు విధానాన్ని రహస్యంగా సడలించు కున్నదేమో తెలియదు. ఇంతకూ ఇరాన్ అణు కేంద్రాలను ధ్వంసం చేయాలని ఇజ్రా యెల్ నిర్ణయించినా ఆ పని ఎంతవరకు సాధ్యమనే ప్రశ్న కూడా ఒకటున్నది. ఆ కేంద్రాలు ఇరాన్ తూర్పు ప్రాంతంలో ఏదో ఒక చోట కాకుండా విస్తరించి ఉన్నాయి. వాటిలో ప్రధానమైనవి నాతాంజ్, ఫోర్డోవ్‌లు. వాటి పరిశోధనాగారాలు భూగర్భంలో చాలా లోతున దుర్భేద్యమైన రక్షణలో ఉన్నాయి. ఇవన్నీ ఇజ్రాయెల్ నుంచి వెయ్యి మైళ్ళకు పైగా దూరం. అంతవరకు వచ్చి దాడి చేయాలంటే సుమారు వంద యుద్ధ విమానాలు అవసరమ

రైతులకు గుడ్ న్యూస్.. దీపావళి కంటే ముందే రైతు రుణ మాఫీ పూర్తి..!

హైదరాబాద్, : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ రైతులకు పలు హామీలు ఇచ్చింది. రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించింది. రైతు భరోసా సంవత్సరానికి రూ.15 ఇస్తామని పేర్కొంది. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో రైతులు తమకు రూ.2 లక్షలు రుణ మాఫీ అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల రుణ మాఫీకి చర్యలు చేపట్టింది. ఇక సీఎం రేవంత్ రెడ్డి ఒక అడుగు ముందుకేసి ఆగస్ట్ 15 లోపు రుణ మాఫీ చేస్తామని తేల్చి చెప్పారు. తెలంగాణలో రైతులకు రూ.2 లక్షల లోపు రుణ మాఫీ చేయాలంటే రూ.31 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా వేశారు. మూడు దశల్లో మాఫీ చేస్తామని ప్రకటించారు. మొదటగా లక్షలోపు ఉన్న రుణాలు మాఫీ చేశారు. రెండో దశలో రూ.1.50 లక్షలలోపు రుణం మాఫీ చేశారు. చివరిగా రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేశారు. అయితే అందరికి రుణ మాఫీ చేయలేదు. రుణ మాఫీకి కేవలం రూ.18 వేల కోట్లకు పైగా మాత్రమే ఇచ్చారు. దీంతో చాలా మంది అన్నదాతలు రుణ మాఫీ కాలేదని ఆందోళన చెందుతున్నారు. బ్యాంకులు, అధికారులు చుట్టు తిరిగి అలిసిపోయారు. ఇక ఎమ్మెల్యేలు ఎక్కడ కనిపిస్తే అక్కడ ప్రశ్నిస్తున్నారు. ప్రతి పక్షాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. బీఆర్ఎస్ చలో ప్రజా భవన్ కు పిలుపునివ్వగా.. బీజేపీ రైతు హామీల సాధన దీక్షను చేసింది. దీంతో ప్రభుత్వం ఒత్తిడి పెరుగుతోంది. తాజాగా రుణ మాఫీ, రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పందించారు. నిడమానూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తుమ్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు.దీపావళి పండుగ కంటే ముందే మిగిలిన 4లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. అయితే దసరా వరకు రుణ మాఫీ పూర్తి చేస్తామని ప్రకటించారు. కానీ సాధ్యం కాలేదు. ఇప్పుడైనా రుణ మాఫీ చేస్తారా లేదా అని అన్నదాతలు ఆందోళనలో ఉన్నారు. అలాగే త్వరలో రైతు భరోసా కూడా అందిస్తామని తుమ్మల ప్రకటించారు.

శ్రీవారి భక్తులకు అలర్ట్..

జనవరి నెల శ్రీవారి దర్శన టికెట్లు విడుదల ఎప్పుడంటే..?

అమరావతి,: తిరుమల వెళ్లే ప్లానింగ్‌లో ఉన్న వారికి అదిరే గుడ్ న్యూస్. ఏంటని అనుకుంటున్నారా.. శ్రీవారి దర్శన టికెట్ల బుకింగ్‌కు రెడీగా ఉండండి. జనవరి నెల టికెట్లు విడుదల కానున్నాయి. అందువల్ల మీరు జనవరి నెలలో కొండకు వెళ్లాలని చూస్తే.. మాత్రం టికెట్లు విడుదల అయిన వెంటనే బుక్ చేసుకోవడం ఉత్తమం. ఈ నెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో జనవరి నెలకు సంభందించిన దర్శన టిక్కెట్లు విడుదల చేయనుంది తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ).. మీరు తిరుమల వెళ్లాలని అనుకుంటే మాత్రం ఈ టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఎందుకంటే ఈ టికెట్లు అలా వచ్చి ఇలా అయిపోతాయి. అంత ఫాస్ట్‌గా బుక్ చేసుకుంటారు. 19వ తేదీ నుంచి 21వ తేదీ ఉదయం వరకు లక్కీ డిఫ్ విధానంలో కేటాయించే ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల చేయనున్నారు. 22వ తేదీ ఉదయం 10 గంటలకు కళ్యాణోత్సవం, ఉంజల్ సేవా, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవా టిక్కెట్లను టీటీడీ విడుదల చేయనుంది. అలాగే.. మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవా టిక్కెట్లు విడుదల చేయనుంది. 23వ తేదీ ఉదయం 10 గంటలకు అంగప్రదక్షణ దర్శన టోకేన్లు విడుదల కానున్నాయి. ఉదయం 11 గంటలకు శ్రీవాణి దర్శన టిక్కెట్లు విడుదల చేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధులు, వికలాంగుల దర్శన టిక్కెట్లు విడుదల చేయనుంది టీటీడీ. 24వ తేదీ ఉదయం 10 గంటలకు 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 3 గంటలకు వసతి గదులు కోటా విడుదల చేయనుంది టీటీడీ.

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ కి తప్పిన ప్రమాదం..!

న్యూఢిల్లీ,: కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి రాజీవ్‌కుమార్‌కు పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలీకాప్టర్ ఉత్తరాఖండ్‌లోని పిథోరాగర్ జిల్లాలో ర్యాలం అనే గ్రామంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. ప్రతికూల వాతావరణ కారణంగానే ఈ సంఘటన చోటుచేసుకుంది. రాజీకుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఆది కైలేశ్ వైపు వెళ్తోంది. ఉత్తరాఖండ్ డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ విజయ్ కుమార్ జోగ్దాండే కూడా ఆయన వెంటే ఉన్నారు. ప్రతికూల వాతావరణం ఏర్పడటంతో హెలికాప్టర్‌ను మున్సియారిలో అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా.. ఈసీ చీఫ్ రాజీవ్ కుమార్ అక్టోబర్ 15న మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా మహారాష్ట్రలో ఒకేదశలో నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా జార?ండ్‌లో నవంబర్ 13, 20న రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక నవంబర్ 23న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని వెల్లడించారు.

కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటర్

హైదరాబాద్, : బీఆర్ఎస్ పాలన రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డి పది నెలల్లో రూ. 80,500 కోట్ల రికార్డు అప్పులు చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన విమర్శలకు మంత్రి సీతక్క ట్విటర్ వేదికగానే కౌంటర్ వేశారు. తొమ్మిదిన్నరేళ్ళలో మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితిని తీసుకొచ్చింది మీరేనని.. అప్పుల వారసత్వానికి ఆద్యులే మీరంటూ సీతక్క ఫైర్ అయ్యారు. మీ హయాంలో అక్షరాల రూ. 7 లక్షల కోట్ల అప్పులు చేసారని, వాటికి కిస్తీలు, వడ్డీల కోసం ప్రతి రోజూ రూ. 207 కోట్లు చెల్లించాల్సి వస్తోందని.. ప్రతి నెల సగటున 6 వేల కోట్ల ప్రజాధనాన్ని మీ అప్పుల కుప్పను కడగడానికే సరిపోతుందని కేటీఆర్ చేసిన విమర్శలను తిప్పికొట్టారు. అప్పుల అప్పారావు లాగా అందిన కాడల్లా అప్పులు చేసి.. రాష్ట్రాన్ని తిప్పలు పెట్టి, వడ్డీలతో ఆర్థిక వ్యవస్థ నడ్డి విరిచిన మిమ్మల్ని దేనితో కొట్టాలని నిలదీశారు. అప్పులు చాలవన్నట్లు వేల కోట్ల బకాయిలను మీరు చెల్లించలేదని, చేసిన పనులకూ బిల్లులు చెల్లించలేదని, 5 వేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు, ఆరోగ్య శ్రీ బకాయిలు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు, సర్పంచులకు పెండింగ్ బకాయిలు, విద్యుత్ సంస్థలకు బకాయిలు, ఆర్టీసీకి బకాయిలు, గురుకుల భవనాల ఓనర్లకు అద్దె బకాయిలు, ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిధుల పెండింగ్..ఇలా ప్రతి శాఖలో వందల కోట్ల బకాయిలు పెట్టి.. ఇప్పుడు బుకాయిస్తే ఏలా అని ప్రశ్నించారు.

ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..!

ఆంధ్రప్రదేశ్ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వ శాఖలు ఇచ్చిన ప్రతిపాదనలపై చర్చ జరిగింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీ షెడ్యూల్ లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు, చెత్త పన్ను రద్దు, ఆలయాల పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణ, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, నూతన పారిశ్రామిక విధానం, కొత్త మున్సిపాలిటీలలో పోస్టుల భర్తీ వంటి అంశాలపై చర్చించారు. ఏపీ క్లీన్ ఎనర్జీకి రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. 2024-29 రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0కి ఆమోద ముద్ర వేసింది. 20లక్షాల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పారిశ్రామిక పాలసీని రూపొందించారు. ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతాలో వేసేలా పాలసీ తీసుకొచ్చారు. నూతన ఎంఎస్ఎంఈ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2030 నాటికి ఇంటింటికీ పారిశ్రామికవేత్త అంశంతో ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చింది. మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూ కేటాయింపులపై కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

వ్యవస్థను పట్టించుకోని వాదం దేనికి?

మనం కార్పొరేటుకి మానవవాదం నేర్పితే తన శ్రమ దోపిడీ సామ్రాజ్యాన్ని వదులుకోదు. కాబట్టి, మానవవాదం తీరిగ్గా ఉద్యోగాలు, పెన్షన్లు ఎత్తి నింపాదిగా జీవించే వర్గానికి బాగానే ఉంటుంది. ఆలోచనలను సంస్కరిస్తుంది. ప్రకృతి గురించి శాస్త్రీయమైన అవగాహన అద్భుతంగా అందిస్తుంది. అంతమాత్రాన ఈ వాదం సమాజంలో సమానత్వం తీసుకొస్తుందని మనం ఆశించలేం. సామాజిక విశ్లేషణ మీద, ఆర్థిక విశ్లేషణల మీద మనిషి జీవితాన్ని, మనిషికున్న దృక్పథాన్ని కూడా ఈ వ్యవస్థ ఎలా ప్రభావితం చేస్తుందో మానవవాదం పరిశీలించే ప్రయత్నం చేసినట్లు కనిపించదు. ప్రకృతి గురించి చైతన్యమై శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకున్నంత మాత్రాన ఆయా వ్యక్తులు ఒక పెద్ద వ్యవస్థాగతమైన జీవితాలను సమూహాలను ప్రభావితం చేయలేరు. పర్మనెంట్ ఉద్యోగులు విపరీతంగా తగ్గిపోయి, కాంట్రాక్టు ఉద్యోగులు విపరీతంగా పెరిగిపోయేటప్పుడు మానవవాదాలు ఈ దోపిడీకి పరిష్కారం ఇవ్వలేవు. ఈ విధానం వెనుక పొంచివున్న ప్రపంచీకరణ సామ్రాజ్యాన్ని, సామ్రాజ్యవాదాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం ఈ వాదం చెయ్యదు. ఎందుకంటే ఈ వాదం ఎప్పుడు కూడా ప్రకృతి దగ్గర ఆరంభమవుతుంది. ప్రకృతి దగ్గర ఆగిపోతుంది. అసాధారణమైన ప్రతిభను చూపిస్తుంది. ఈ వాదాన్ని అలవర్చుకున్న కార్యకర్తలకు ప్రకృతి విషయంలో అసాధారణమైన విజ్ఞానం, చైతన్యం ఉంటుంది.

చైతన్యం వస్తే ప్రపంచం మారిపోతుందా?

ప్రకృతికి సంబంధించిన విషయంలో, దేవుడికి సంబంధించిన విషయంలో హేతువాదం, మానవవాదం అద్భుతమైన అవగాహన అందిస్తుంది. సమాజానికి అశాస్త్రీయత నుంచి, శాస్త్రీయత వైపుగా తీసుకొనిపోవడానికి ప్రయత్నిస్తుంది. అందులో సందేహం లేదు. అయితే, మనిషి అజ్ఞానంలో ఉండడానికి మనిషి మాత్రమే కారణం కాదు. ప్రకృతి గురించి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకున్నంత మాత్రాన ఆయా వ్యక్తులు సమాజాన్ని అన్ని విధాలా ఆరోగ్యకరంగా మార్చలేరు. వ్యవస్థాగత కారణాలు అనేకం ఉంటాయి. మెడికల్ శాస్త్రం ఎంతగా అభివృద్ధి చెందిందని మనం గర్వపడినా, పెద్ద వైద్యులంతా పట్టణాలు, నగరాల్లోనే ఉంటారు. అక్కడే వీరి వ్యాపారం నడుస్తుంది. వైద్య విద్యలో లక్షలు, కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిన వైద్యుల నుంచి ఈ స్పందన తప్పదు. మరి గ్రామస్తులు రోగాలు వస్తే మూఢ నమ్మకాలు సహజమే కదా.. వారు షార్ట్ కట్ బాబాలనే ఆశ్రయిస్తారు కదా..! వ్యవస్థాగత విషయాల మీద హేతువాదం, మానవవాదం ధ్యానం ఇవ్వదు. మనుషులంతా మూఢ నమ్మకాలను విడనాడితే, ప్రకృతి మీద సరైన చైతన్యం సంపాదిస్తే వ్యవస్థ దానికదే బాగుపడుతుందని భావిస్తుంది. వీరే ఆ వ్యవస్థను బాగు చేసేస్తారు అని నమ్ముతుంది.

నేను బాగుంటే ప్రపంచమే బాగున్నట్లా?

అయితే, నేను బాగా ఉంటే ప్రపంచం అంతా బాగుంటుంది అనే తాత్విక సిద్ధాంతం ఎల్లవేళలా విజయం పొందదు. నేను టీచర్‌గా బాగా ఉద్యోగం చేసినా, నేను నా క్లాసులో బోధన బాగా చేసినంత మాత్రాన నా విద్యాసంస్థలో తగ్గిపోతున్న ఉపాధ్యాయులను నేను తీసుకొని రాలేను. ఆయా ఉపాధ్యాయుల పాఠ్యాంశాల బోధనలను నేను బోధించలేను. అలాంటప్పుడు నేను బాగా ఉన్నంత మాత్రాన నా ఆఫీసు, నేను పనిచేసే సంస్థ బాగయిపోదు. సామూహిక కృషి జరగాలి. అందుకు వ్యవస్థాగతమైన పరిష్కారాలు రావాలి. ఇలానే ప్రతి చోట జరగాలి. ఇక్కడ మానవవాదం పనిచేయదు. ఆర్థిక, సామాజిక, సోషలిస్టు చైతన్యం మాత్రమే ఒక విద్యా సంస్థను అయినా, ఒక దేశాన్ని అయినా సరైన దారికి తీసుకొస్తుంది.

మూలాల్లోకి వెళ్లని మానవవాదం..

గనుల పేర్ల మీద అడవులకు అడవులు నరికేసి వేల కొలది ఆదివాసీలను తమ స్థావరాల నుంచి తరిమేసే ప్రపంచీకరణ నేపథ్యంలో ఇలాంటి మానవ వాదాలు ఆయా ప్రజానీకానికి ఏ రకమైన ప్రయోజనాన్ని కూడా, ఏ రకమైన న్యాయాన్ని కూడా ఇవ్వవు. మానవ వాదాలు మరో వెయ్యి సంవత్సరాలు దేశాల్లో ఉన్నా సరే అవి సగటు మనిషికి న్యాయమైన జీవితాన్ని అందించడంలో సఫలం ఎప్పుడూ కావు. ఎందుకంటే అవి మూలం లోకి వెళ్లే ప్రయత్నం చేయవు. మానవ వాదుల మీద నాకు ఎలాంటి వ్యతిరేకత లేదు. కానీ మానవవాదం ప్రపంచం సమస్యలకు పెనాసియా కాదు. ఇది ప్రకృతి దగ్గర మాత్రమే ఆగిపోతుంది.

యజమాని ఎప్పటికీ యజమానే..!

ఒక పెద్ద పరిశ్రమ లోపల యజమాని, కార్మికుడికి మధ్య ఏ రకమైన సంబంధం ఉంటుంది అనే విషయం విశ్లేషించడానికి ప్రయత్నించదు. జీవితాంతం యంత్రం దగ్గర పనిచేసినా కార్మికులు ఎందుకు కష్టల్లోనే ఉంటారో ఈ హేతువాదం, మానవవాదం అర్థం చెయ్యదు. కరోనా కష్టకాలంలో కూడా ప్రజలు ఎందుకు నలిగిపోయారో, కార్పొరేట్లు ఎందుకు మరింత పోగేసుకున్నారో ఈ వాదం పరిశీలించదు. ఈ యజమాని, ఆ కార్మికుడు మానవవాదం నేర్చుకుంటే, ప్రకృతి మీద సరైన చైతన్యం సంపాదించుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని మానవవాదం అంటుంది. నమ్ముతుంది. కానీ, అలా సమస్య పరిష్కారం ఎప్పుడూ కాదు. యజమాని యజమానిలానే ఉంటాడు. కార్మికుడిని దోచుకు తినడానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటాడు.

వెయ్యేళ్లు దోపిడీ కొనసాగుతుంది..

ఆ యజమానికి ప్రకృతి మీద ఎంత చైతన్యం అందించినా సరే తన ఆస్తులు, తన విలాసాలని వదులుకోవడానికి ఎప్పుడు కూడా ప్రయత్నించదు. అలానే గనుల పేర్ల మీద పచ్చని ఆదివాసి ప్రాంతాల భూముల్లోకి యంత్రాలను తోసేసి పచ్చని భూముల్ని స్మశానవాటికలుగా మార్చేసి అక్కడి ప్రజలకు జీవించడమే కష్టం అయిపోయే పరిస్థితులు తీసుకొచ్చే బడా కార్పొరేట్ల మెదడులలో మనం మానవవాదం, నాస్తిక వాదం, ప్రకృతి మీద గొప్ప పరిశీలన ఎంత వేసినా సరే ఆ కార్పొరేట్లు అవకాశాలని వదులుకొని యంత్రాలను విడిచి పెట్టేసి బయటకు రారు. ప్రకృతి మీద చైతన్యం మాత్రమే సంపాదించుకుంటారు. ఇంతకుముందు చేసే మూఢనమ్మకాలతో కూడిన పనులు ఈరోజు చేయరు.. అంతే! వ్యవస్థ అలానే ఉంటుంది. ఈ మానవ వాదాలతో మరో వెయ్యి సంవత్సరాలు కూడా ఆ దోపిడీ అలానే కొనసాగుతుంది.

ప్రకృతి జ్ఞానం సరే.. సమానత్వం మాటేంటి?

మానవవాదం ప్రకృతి పరిశీలనలో అద్భుతమైన చైతన్యం అందిస్తుంది. ప్రకృతి మీద అద్భుతమైన చైతన్యం సాధించుకున్నంత మాత్రాన యుద్ధాలు ఆగిపోవు. ఆయుధాల పరిశ్రమలు ఆగిపోవు. దోపిడీ ఆగిపోదు. ఒక వ్యక్తి మానవతావాది అయినంత మాత్రాన తనకు ఉన్న అదనపు సొమ్ము ఇతరులకు ఇచ్చెయ్యడు. తన ఆస్తులు పేదలకు పంచడు. ఆ స్థానంలో పెట్టుబడిదారుడు ఉంటే తన ఉద్యోగులకు రోజుకు అయిదు వందల జీతం స్థలంలో మూడు వేలు చెయ్యడు. లేదా వెయ్యి మంది కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చెయ్యడు. వ్యవస్థాగత మార్పులు రావాలి. ప్రకృతి దగ్గర ఉండిపోయిన హేతువాదం, మానవవాదం ఈ మార్పులు తేలేదు. శ్రమ దగ్గర ఏం జరుగుతుంది అనే విషయంలో మానవవాదం సీరియస్‌గా ఆలోచించదు. సోషలిస్టు చైతన్యం మాత్రమే అది సాధ్యం చేస్తుంది. సోషలిజం కూడా మంచి ఉన్నతమైన మానవవాదం. కానీ, సాధారణ హేతువాదం, మానవ వివాదం లాగా ఇది ప్రకృతి శాస్త్రం మీద మాత్రమే నమ్మకం పెట్టుకొని కూర్చోదు. ఆర్థిక పునాదుల్లోకి వెళ్లి పరిశీలిస్తుంది. పరిష్కారాల కోసం ప్రయత్నాలు చేస్తుంది. శ్రామికులకు అనుకూలంగా, రైతులకు అనుకూలంగా వ్యవస్థ మార్పుకి కృషి చేస్తుంది. వ్యక్తిగత విధానాలు కాకుండా, సామూహిక కార్యక్రమాల మీద ధ్యానమిస్తుంది. అవసరమైతే సమ్మెలను నిర్వహిస్తుంది. అందుకోసం ఆలోచిస్తుంది. ఇది నిరంతర ప్రక్రియ ఇది గెలుస్తుంది. అప్పుడప్పుడు ఓడిపోతుంది. మరలా గెలుపు కోసం ప్రయత్నిస్తుంది. ఆర్థిక దోపిడీని తాకని మానవ వాదాలు మనిషికి ప్రకృతి జ్ఞానాన్ని ఇస్తాయే తప్ప సామాజిక సమానత్వాన్ని అందించలేవు. శ్రామికుడికి దోపిడీ నుంచి విముక్తి చేయలేవు.

ఈవీబ్యాటరీల స్వాపింగ్

ఖాళీ బ్యాటరీకి బదులుగా ఫుల్ చార్జింగ్ ఉన్న బ్యాటరీని పొందొచ్చు

ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల స్వాపింగ్‌కుమార్గదర్శకాలను ప్రకటించిన కేంద్రం

సమయం ఆధారంగా యూనిట్‌కు రూ.3 నుంచి రూ.13 వరకు సర్వీసు చార్జీలు

ఇప్పటికేవిదేశాల్లోచాలా ప్రాచుర్యంపొందిన స్వాపింగ్ విధానం

హైదరాబాద్: ఎలక్ట్రిక్ వాహనాల(ఈవీ) చార్జింగ్‌కు ప్రత్యామ్నాయంగా బ్యాటరీలను స్వాపింగ్(మార్పిడి) చేసే విధానం మనదేశంలోనూ అందుబాటులోకి రానుంది. ఇకపై బ్యాటరీ పూర్తిగా చార్జింగ్ అయ్యే వరకు గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం ఉండదు. చార్జింగ్ పూర్తిగా లేకపోయినా, తక్కువ చార్జింగ్ ఉన్నా.. ఆ బ్యాటరీల స్థానంలో పూర్తి చార్జింగ్ ఉన్న బ్యాటరీలను చార్జింగ్ స్టేషన్లలో క్షణాల్లో స్వాపింగ్ చేసుకోవడానికి వీలు కల్పించింది. బ్యాటరీల స్వాపింగ్, చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, నిర్వహణ కోసం తాజాగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలను ప్రకటించింది. విదేశాల్లో ఈ విధానాన్ని ప్రస్తుతం అనుసరిస్తున్నారు. మనదేశంలో ఇప్పటికే బ్యాటరీ చార్జింగ్ స్టేషన్లను నిర్వహిస్తున్న వారు సైతం స్వాపింగ్ సేవలను ప్రారంభించుకోవచ్చు. ప్రస్తుత విద్యుత్ కనెక్షన్ ద్వారానే స్వాపింగ్ సేవలను అందించడానికి కేంద్రం వీరికి అవకాశం కల్పించింది.

సర్వీసు చార్జీలపై సీలింగ్

ఈవీ చార్జింగ్ కేంద్రాల్లో ఏసీ/డీసీ చార్జింగ్‌కు వసూలు చేయాల్సిన సర్వీసు చార్జీలపై గరిష్ట పరిమితిని కేంద్రం ప్రకటించింది. జీఎస్టీ, భూమి ధరకు సంబంధించిన చార్జీలు వీటికి అదనం కానున్నాయి. యూనిట్ విద్యుత్ సరఫరా చేసేందుకు డిస్కంలు చేసే సగటు వ్యయంతో పోల్చితే చార్జింగ్ కేంద్రాలకు సరఫరా చేసే విద్యుత్ టారిఫ్ అధికంగా ఉండరాదని కేంద్రం స్పష్టం చేసింది. 2028 మార్చి 31 వరకు దేశ వ్యాప్తంగా ఇవే సర్వీస్ చార్జీలు, టారిఫ్‌ను అమలు చేయాలని స్పష్టం చేసింది. సగటు సరఫరా వ్యయంతో పోల్చితే ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 0.7 రేట్లు, సాయంత్రం 4 నుంచి ఉదయం 9 గంటల వరకు 1.3 రేట్ల అధిక వ్యయంతో చార్జింగ్ కేంద్రాలకు డిస్కంలు విద్యుత్ సరఫరా చేయాలని సూచించింది. ఈవీ చార్జర్ల కోసం సబ్ మీటర్లను సరఫరా చేయాలని డిస్కంలను కోరింది.

3 రోజుల్లోనే కరెంట్ కనెక్షన్

ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకుంటే మెట్రోపాలిటన్ నగరాల్లో కేవలం 3 రోజుల్లోనే కొత్త విద్యుత్ కనెక్షన్ జారీ చేయాలని కేంద్రం ఆదేశించింది. ఇతర మున్సిపాలిటీల్లో 7 రోజుల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 15 రోజుల్లో, కొండలున్న గ్రామీణ ప్రాంతాల్లో 30 రోజుల్లో, సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్లు వంటి సదుపాయాలు కల్పించాల్సి ఉంటే 90 రోజుల్లో విద్యుత్ కనెక్షన్ జారీ చేయాలని స్పష్టం చేసింది. ఒకవేళ జాప్యం చేస్తే ఎలక్ట్రిసిటీ రైట్స్ ఆఫ్ కన్స్యూమర్స్ రూల్స్-2020 ప్రకారం దరఖాస్తుదారులకు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని విద్యుత్ పంపిణీ సంస్థకు స్పష్టం చేసింది.

ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం, ప్రభుత్వ రంగసంస్థలు తమ స్థలాలను ప్రభుత్వ/ప్రైవేటు సంస్థలకు చార్జింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం రెవెన్యూ షేరింగ్ మోడల్ కింద అందించాలని కేంద్రం సూచించింది. స్థలం ఇచ్చినందుకుగాను ప్రతి యూనిట్ విద్యుత్ చార్జింగ్ ద్వారా వచ్చే ఆదాయంలో రూపాయిని వాటాగా తీసుకోవాలని చెప్పింది. తొలుత 10 ఏళ్ల లీజుకు స్థలాలను కేటాయించాలని కోరింది. చార్జింగ్ కేంద్రాలఏర్పాటుదారులకు కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలను అందించాలని సూచించింది.

పొదుపు సంఘాలకు మంచి రోజులు



పేదరిక నిర్మూలన, తద్వారా సమ్మిళిత వృద్ధి సాధనకు ప్రభుత్వాలు పలు పథకాలను ప్రవేశపెడుతూనే ఉన్నాయి. వీటిలో సూక్ష్మరుణ సాయం గ్రామ స్వయంసహాయక సంఘాలకు అందించడం ఒకటి. ఈ సంఘాలు 10-15 మంది మహిళలతో ఏర్పడ్డ ఒక సమూహం. పొదుపు సంఘాలని కూడా వీటిని అంటారు. తొలుత ఈ సంఘ సభ్యులు వీరు పొదుపు చేసుకున్న సొమ్ము నుంచి అవసరాన్ని బట్టి అంతర్గత రుణాలు తీసుకుంటారు. ఈ సభ్యుల నెలవారీ పొదుపు, అంతర్గత రుణాల చెల్లింపులు, సమావేశాల ఏర్పాటు తీరు, బుక్ కీపింగ్ వంటివి సవ్యంగా ఉంటే మొదటిసారి బ్యాంకు మితంగా సంఘం పేరుతో మంజూరు చేస్తుంది. ఈ అప్పును సంఘం క్రమం తప్పకుండా చెల్లిస్తే, ప్రభుత్వమే వడ్డీలో కొంత భాగాన్ని లేదా పూర్తి వడ్డీని వారి తరపున బ్యాంకుకు చెల్లిస్తుంది. గత ప్రభుత్వం నీరుగార్చిన 'ఉన్నతి' పథకాన్ని పునః ప్రారంభించి, దానిని తిరిగి పి.ఎం అజయ్ పథకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల అనుసంధానించడం, తద్వారా ఎస్సీ, ఎస్టీ మహిళల వడ్డీ భారం రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చేయడం దీనికి ఒక చక్కటి ఉదాహరణ. బ్యాంకు రుణాలతోను, అంతర్గత రుణాలతోను మహిళలు చిరువ్యాపారాలు చేస్తూ, కుటుంబాన్ని పోషిస్తూ, పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. కొంతమంది భారీ స్థాయిలో ఉమ్మడిగా ఉత్పత్తి కార్యకలాపాలు చేపడుతూ మరికొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారు. తమ ఉత్పత్తులను సంతలు, రైతు బజార్లు, డ్వాక్రా బజార్లు, ఎగ్జిబిషన్లు, ఇళ్ల వద్ద అమ్ముతున్నారు. మరికొంతమంది తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తూ విశేష లాభాలు ఆర్జిస్తున్నారు. మహిళలు సొంతంగా ఎదగడానికి డీఆర్‌డీఏ- వెలుగు శాఖ ఆదాయాన్ని సృష్టించే పలు వ్యాపార కార్యక్రమాలను చేయిస్తుంది. నూతన సంవత్సరానికి పూలబొకేలు, కోవెళ్లకు పూలదండలు, ఇతర సామాగ్రి తయారీ చేసి రాబడి పొందేలా శిక్షణ ఇస్తుంది. బోగి పండగకు పిడకల తయారీతో పాటు సీజనల్ వ్యాపారాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలనేది ప్రభుత్వ లక్ష్యం. కొందరు ఈ విధంగా సంపాదించిన ఆదాయంతో నవీన గృహోపకరణాలను కొనుగోలు చేస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకుంటున్నారు. ఈ సంఘాల వల్ల నిరక్షరాస్యులు అక్షరాస్యులయ్యారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకంతో వీరు లబ్ధి పొందడమే కాకుండా జన్మభూమి, ఇసుకరేవుల నిర్వహణ, ధాన్యం కొనుగోలు వంటి వాటిలో చురుకుగా పాల్గొనేవారు. తాజాగా ఎల్ఈడీ బల్బుల తయారీ, డ్రోన్ల వినియోగం- రిపేర్లు, ప్లంబింగ్ పనులు వంటి వాటిలో శిక్షణ తీసుకుని ఆదాయం పొందుతున్నారు. చాలా స్కూళ్లలో పిల్లలకు అల్పాహారం, మధ్యాహ్న భోజన తయారీ వంటివి మహిళలే నడుపుతున్నారు. కొవిడ్ కాలంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మాస్కులు, శానిటైజర్లు వంటివి ఈ గ్రూపులే సరఫర